THE LARGEST CIRCULATED FELLOW-DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 100037 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 318 ** హైద్రాబాద్, ఆదివారం, 5-12-1965 ** 6 పేజీలు 10 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిభాగం	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

భార్యను పంపలేదని మామ హత్య

హైద్రాబాద్, డిసెంబరు 4

ఒక రిక్షా డ్రైవరు తన కూతురును అల్లుని వెంట పంప నిరాకరించిన కారణముగా ఆతన్ని అల్లుడు పొడిచి చంపాడని ఈ సంఘటన గతరాత్రి ఇక్కడ జరిగిందని తెలుస్తున్నది.

అల్లుడు బొంబాయి వాసి. తనభార్యను తీసుకొని వెళ్ళ లనిష్టంగా మామ పంప నిరాకరించాడు. మామ మనకత్తితో పొడిచినతర్వాత మిగతావారిని చంపుతానని బెదిరించి పారిపోగా, నేటిఉదయం పోలీసులు ఆతన్నిపట్టుకున్నారు.

కాటక ప్రాంతాల్లో భూమిశిస్తు మినహాయింపునకు రు. 4 కోట్లు

ఆంధ్రప్రదేశ్ కస్టమర్స్ లోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుల సమావేశాన్ని ఈనెల మొదటి తేదీన సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు. న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జెట్ విమానాలకై స్వంతంగా ఇంజన్ల తయారీ కృషి

బొంబాయి, డిసెం 4

బెంగ్లూరులోని హిందుస్థాన్ ఏరో నాటిక్సులో మన జెట్ విమానాలకై స్వంత ఇంజన్ లను తయారు చేసుకొంటున్నామని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎ. ఎం. మూర్తీ తెలిపారు.

హిందుస్థాన్ ఏరో నాటిక్స్ లో ప్రస్తుతం లైసెన్సు క్రింద ఆర్డినెన్స్ రకం ఇంజనులు మన నాటి విమానాలు హెచ్.ఎఫ్. 24 మార్కు-వన్ రకం విమానాలకై ఉత్పత్తి చేయబడుతున్నాయి.

మనం తయారుచేసే ఇంజన్ల పేరు హె. జె. ఇ. 2500 అని పెట్టబడుతుంది. ఇందులో హెచ్.జె.ఇ. అనగా హిందుస్థాన్ జెట్ ఇంజన్ 2500 ఇంజన్ అని.

ఉస్మానియా బి. ఏ పార్టు 1 ఫలితాలు

సెప్టెంబరులో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం బి. ఏ పార్టు 1 పరీక్ష ఫలితాలు విడుదల ఇవ్వబడుతున్నాయి:

ప్రథమ శ్రేణి: 737 (మూలివారి హైదరాబాద్)

ద్వితీయ శ్రేణి: 13 15 259 61 399 733 47 62 1122 29 80 1209 1514 2802.

తృతీయ శ్రేణి: 5 9 17 18 20 23 25 27 29 248 56 57 386 90 93 95 500 71 77 80 85 736 39 40 42 46 48 49 51 56 68 72 77 78 93 95 804 1138 51 52 66 67 68 72 85 86 87 92 93 94 95 98 1200 3 5 7 12 13 16 17 1574 1756 60 64 66 1853 55 99 1900 1 2 5 59 61 91 2056 60 61 2166 78 85 88 89 91 2280 2319 21 22 24 30 33 41 43 2437 2515 23 25 26 74 75 2659 60 67 2796 99 2801 3 6 9 11 12 13 14 15 16 18 19 21 22 26 28 2929 41 47

బి. చెక్ 1 2 3:

బి. చెక్ 1: పరీక్ష కంప్లీటు చేసిన వారు: 3 5 6 7 8 9 10.

బి. చెక్ 2: 19 నంబరు అభ్యర్థి పరీక్ష ప్యాసయినారు. కంప్లీటు చేసిన వారు: 25 26 29 30 31 32 33 36 38 39 40 42 43.

బి. చెక్ 3 పరీక్ష: 45 46 48 ప్యాసయినారు. కంప్లీటు చేసినవారు: 49 50 51 52 53 54 55.

డి. ఎం. ఆర్ 3 పరీక్ష: 59 60 62 ప్యాసయినారు.

బి. ఎస్సి. పార్టు 2:

నం-1 అభ్యర్థి ఫిజిక్స్ స్పెషల్ సబ్జెక్టుగా రెండవ తరగతిలోను, నం. 6 అభ్యర్థి బాటనీ స్పెషల్ సబ్జెక్టుగా రెండవతరగతిలోను నం-8 ఫిజిక్స్ స్పెషల్ సబ్జెక్టుగా ప్యాస్ క్లాస్‌లోను వెళ్లారు.

వివిధకరువు నివారణ సహాయ కార్యక్రమాల కోసం వ.రో 6 కోట్లు మంజూరీ

శాసన సభలో రెవెన్యూ మంత్రి శ్రీయస్. రామచంద్రారెడ్డి ప్రకటన

హైద్రాబాద్, డిసెం 4

రాష్ట్రంలో కాటక ప్రాంతాలలోని భూములపై మొత్తం రు. 4 కోట్ల శిస్తు రెమిషన్‌ను మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని నేడు శాసన సభలో రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రకటించారు.

కాటక పరిస్థితులపై సభలో నాలుగు రోజుల నుండి జరుగుతున్న చర్చకు రెవెన్యూ మంత్రి సమాధానమిస్తూ తీవ్ర కాటకపరిస్థితులు ఏర్పడిన ప్రాంతాలలో ప్రత్యేక శిస్తు మినహాయింపులను అమలు పరుస్తామని చెప్పారు.

రాష్ట్రం మొత్తంలో విషమించిన ఆహార ధాన్యాల కొరతను ఎదుర్కొడానికి కరువు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి పై శిస్తు రెమిషనులతోపాటు ప్రభుత్వం మొత్తం రూ. 10కోట్లను మంజూరు చేస్తున్నదని వివరాలు తెలుపుతున్నాయి.

ఇవే కాకుండా వివిధ జిల్లా పరిషత్తులలో, మునిసిపాలిటీలలో, పంచాయతీ సమితులలోని ఇష్టులలో నుండి మొత్తం రు. 15కోట్లను వివిధ ప్రాజెక్టుల ఇతర నిర్మాణాలతోసహా ప్రత్యేకించి కేటాయించడము జరిగింది. వీటి ద్వారా నిరుద్యోగులైన రైతులకు ఉపాధి కల్పించ జరుగుతుంది.

ప్రభుత్వం కాటక ప్రాంతాలలోని రైతులసహాయార్థం ఈ క్రింది మినహాయింపులను అమలుచేస్తుందని రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి వివరించారు. రు. 28 కోట్లవరకు భూమి శిస్తు వసూలు కాయిదా రు. 1.28 కోట్లవరకు సెస్సు వసూలుపర్దు రైతులకు తక్కావీ అప్పుల రూపంలో విత్తనాలను, పశువులనుకొనడానికి రు.50 లక్షల మంజూరు, పశుగ్రాసం కోసము రు 20లక్షలు. మంచినీటి రవాణాకోసం రు. 5 లక్షలు, పశుగ్రాసం రవాణా కోసం రు. 5 లక్షలు.

డెల్టా ప్రాంతాలలో మంచి పంటలు

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పంటలు బాగా దెబ్బతిన్నాయి. చివరికి రెండో పంట ఫసాయం కైకూడా ఎక్కువగా ఆశలులేవు. ఈ డెల్టా ప్రాంతాలలోని పంటల పరిస్థితి చాలా మెరుగుగాఉంది. డెల్టా ప్రాంతాలలోని పంటలతోపాటు నీటి సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల పంటలు మాత్రమే రాష్ట్రానికి ధాన్యం నివయములో ప్రోత్సాహకరంగా వుందని రెవెన్యూ మంత్రి వివరించారు.

నాగార్జునసాగర్ కాలువ, తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణాన్ని త్వరగా ముగించేందుకు పమీప జిల్లాలలోని రైతులకు అక్కడ పని కల్పించబడుతుంది.

గంజికేంద్రాలు అవసరంలేదు

రాష్ట్రంలో ఇంతకు పూర్వము వచ్చిన కరువు కాలంలో గంజికేంద్రాలను స్థాపించి ప్రభుత్వం చాలాచిక్కులను ఎదుర్కొన్నదని, ప్రజలు కూడా అధికంగా లాభం పొందలేదు కాబట్టి ప్రస్తుతం వాటిని నెలకొల్పే ప్రతిపాదన లేదని మంత్రి చెప్పారు. కాటి బదులు కాపులలోకు ప్రత్యక్షం, రెడ్డుల మరమ్మతులు, ఇతర నీటి సరఫరా ప్రాజెక్టులు రోడ్ల నిర్మాణం మొదలైన పనులను ప్రభుత్వం చేపట్టగలదనిఆయన చెప్పడంజరిగింది.

వచ్చే సంవత్సరం విత్తనాలకొరత తీవ్రం కాగలదనే భయములో ఇప్పుడే విత్తనాల సేకరణకుగాను రూ. 60 లక్షలను ప్రభుత్వము కేటాయించింది విత్తనాల కొనుగోలుకుగాను రాష్ట్రం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖను రూ 2 కోట్ల అప్పుకోరింది.

కరువు నివారణ కార్యక్రమాల అమలుకోసం జిల్లా కమిటీలను నియమిస్తారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పరిషత్ చైర్మన్, సూపరింటెండెంటు ఇంజనీరు ప్రభుత్వంగా వుంటారని రెవెన్యూ మంత్రి చెప్పడంజరిగింది.

ఆహార మంత్రి హామీ

రాష్ట్రములో గత సంవత్సరము దాదాపు 7 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మిగులుబడిగా వున్నాయి. ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు 14 లక్షల టన్నుల ఆహార ధాన్యాల కొరత వుంటుందని, ఈ కొరతనుతీర్చే బాధ్యత ప్రభుత్వానిది కనుక మిగులు బడి ప్రాంతాలలోని ధాన్యాలను వీలయినచోట్ల నుండి కూడా ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తుందని ఆహార మంత్రి శ్రీ ఎ-సి-సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.

శ్రీ కృష్ణ (కమ్యూ) అంతకు పూర్వము మాట్లాడుతూ రాష్ట్రములో పొగాకు, పత్తి పంటలు కూడా దెబ్బతిన్నాయికనుక పారిశ్రామిక ప్రాంతాలలో కూడా నిరుద్యోగం ఏర్పడే అవకాశంవుందని చెప్పారు. ఆహార ధాన్యాల సరియైన పంపకముకోసము ప్రభుత్వం అభివృద్ధి కమిటీని ఏర్పర్చడము మంచిది. ప్రభుత్వం తగిన చర్యలను తీసుకొని పక్షంలో రాష్ట్రములో అరాజకం ప్రబలే ప్రమాదమున్నదని ఆయన భయం వెలిబుచ్చారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరంగా ముగించివుంటే రాష్ట్రానికే కాకుండా దేశం మొత్తంలో ధాన్యం కొరతకు పరిష్కారం వుండేదని శ్రీ కృష్ణ అన్నారు.

తొలగించిన ఉషావర్క్సు కార్మికులు

తిరిగి చేర్చుకోవాలని అభ్యర్థన

హైద్రాబాద్, డిసెం 4

హైద్రాబాదు ఉషావర్క్స్ సంస్థ 176 మంది అప్రెంటిస్‌లను కోటీను ఇవ్వకుండా తొలగించిందని ఉన్న శాఖాధికార మంత్రివర్గ కమిటీ ఈ కంపెనీ మళ్ళీ ఆ ఉద్యోగులను చేర్చుకోడానికి కోరవలసిందని నేడు ఉషావర్క్స్ కార్మికుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని, కార్మిక మంత్రిని అభ్యర్థించింది.

ఉషావర్క్స్ కార్మికులు ఉద్రేకంగా శాసనసభకువెళ్ళి శ్రీ కె. ఎల్. మహేంద్ర ఇంకా ఇతరుల ప్రతినిధి వర్గాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి వద్దకు పంపించారు. వీరి వెంట ప్రతిపక్ష డిప్యూటీ నాయకులు శ్రీ శ్రీకృష్ణ వున్నారు.

మదరాస్‌నగరంలో కుంభ వృష్టి

మద్రాస్, డిసెం 4

నిన్నటినుండి తెరిపి లేకుండా కురుస్తున్న వర్షంవల్ల వరదలువస్తుండి ఉత్తర మద్రాస్‌లో మునిగి వాడంలో నివసించే రెండువేలమంది ఇళ్ళుండిపారాయినారు. నిన్నటి నుండి నేడు వరకు 8 గంటల వరకు 105.8 మిల్లిమీటర్ల వర్షం కురిసింది. రానున్న 24 గంటలలోఅధిక వర్షాలు కురువగలవని అంచనా. మదరాస్ రాష్ట్రపు వివిధ భాగాలలో వర్షాలు కురుస్తున్నాయని సమాచారం అందినది.

న్యూయార్క్, డిసెం 4

కీర్తిశేషులు అగాఖాన్ కుమారుడు ప్రిన్సు సదుద్దీన్ అగాఖాన్ నిన్న శాంతిశీలుల వ్యవహారాల ఐక్యరాజ్య సమితి హైకమిషనర్‌గా 8 సంవత్సరాలపాటునిర్మయించబడ్డారు. ప్రిన్సు సదుద్దీన్ వయస్సు 82 సంవత్సరాలు ఇతను ఇరాన్ దేశీయుడు. ఇతనికి పూర్వము సింధ్రాండు దేశస్థుడు డాక్టరు హెల్కు మిండర్ ఈ పదవిలో ఉన్నాడు.

వచ్చే 12 నెలలకాలమనకు పరీక్షా సమయం

వాణిజ్య, పారిశ్రామిక మండలుల వార్షిక సమావేశంలో శ్రీ అశోక్ మెహతా ప్రసంగం

కలకత్తా, డిసెంబర్ 4

దేశంలో పలుప్రాంతాలలో వరాభావ వల్లా, తత్ఫలితంగా వ్యవసాయోత్పత్తి తగ్గిపోవడంవల్లా, అన్ని దేశాలూ ప్రాజెక్టులకు కాక, యితరత్రా చేస్తున్న సహాయం నిలుపు చేయడంవల్లా వచ్చే పన్నెండు నెలలూ దేశానికి పరీక్షా సమయం వంటిదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక మెహతా యీవాళ యిక్కడ భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల 17 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో అన్నారు.

ఆర్థిక సహాయాన్ని నిలుపు చేయడంతో, అత్యవసర సరుకుల దిగుమతులు చాలా వరకు తగ్గిపోయాయనీ, తద్ఫలితంగా నస్తూత్పత్తి, ఉద్యోగావకాశాలూ, ప్రభుత్వాదాయం - వీటికి దెబ్బ తగులుతోందనీ ఆయనఅన్నారు. ప్రాకృతిక దుర్ఘటనవల్ల దేశం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను యెదుర్కొవలసి వస్తున్న కాలంలో, విదేశాలు ఆర్థిక సహాయాన్ని నిలుపుచేయడము అనేక అపోహలకు దారితీస్తుందనీ, అది సహజమనీ శ్రీ మెహతా చెప్పారు. అయితే, భారత దేశం యీ ఇబ్బందులను అధిగమించేందుకు కృషిచేస్తోందనీ దేశ ప్రగతికి ఎట్టి అంతరాయమూ కలుగకుండా శ్రద్ధ వహించడం జరుగుతోందనీ, ఆయన తెలియజేశారు.

"ప్రణాళికాబద్ధంగా భారతదేశము గణనీయమైన అభివృద్ధిని సాధించింది కాగా వచ్చేరెండు సంవత్సరాలలోసాగే కృషికి పెద్ద ప్రాముఖ్యముంది. దేశములో స్వయంచోదితమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణరంగములో వచ్చేరెండు ప్రణాళికలూ కీలకమైనవని చెప్పవలసి వుంటుంది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ మద్దతు అవసరం. విదేశీవనరుల మన లక్ష్య సాధ్యాలకి ఎంతేనా దోహదం చేస్తుంది. అయినా, స్వీయశక్తి,యుక్తులనే వినియోగించుకుంటూ, ప్రగతి సాధించడానికి మనం నిరంతరం కృషి చేస్తూవుంటామన్నది నిర్వివాదాంశం" అన్నారు శ్రీ మెహతా.

దేశవ్యతిరేక చర్యలకు 13 మంది అరెస్టు

హైద్రాబాదు, డిసెంబరు 4

పాక్-భారత్ సంఘర్షణ సందర్భంలో దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడినందుకుగాను హైదరాబాద్ ఇతర ఇతర జోన్‌లలో మొత్తం 18 మంది వ్యక్తులు అరెస్టు చేయబడినారని నేడు శాసనసభలో శ్రీ వి రాజగోపాలనాయుడుకు సమాధానమిస్తూముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పడంజరిగింది.

ఈ 18 మందిలో ఇద్దరి కేసులు పెండింగ్‌లో వున్నాయి ఇద్దరికి జైలు శిక్ష-జరిమానా, విధించబడింది. నేరస్తుల చట్టంక్రింద ఒక్కనిని ప్రొబేషన్ పై వదిలిపెట్టారు. సాక్ష్యంలేనందున ఒక్కడిని విడుదల చేశారు. ముగ్గురిని అండర్ ట్రయల్ కస్టడీలో పెట్టారని, 4గురిపట్ల కేసులుఉపసంహరించుకోబడినాయనిముఖ్యమంత్రివివరించారు.

తొలిసారిగా దేశంలో మైక్రోవేవ్ టెలిఫోన్ సిస్టం ఏర్పాటు

అస్సన్‌సాల్-కలకత్తా లైనుకు శ్రీ సిన్హా ప్రారంభోత్సవం

కలకత్తా, డిసెంబరు 4

అస్సన్‌సాల్ - కలకత్తాలను కలిపే మైక్రోవేవ్ టెలిఫోన్ సిస్టము కు నేడు వార్తాప్రసార పాధవాల శాఖ మంత్రి శ్రీ సత్య నారాయణ సిన్హా ప్రారంభోత్సవం జరిపారు.

మైక్రోవేవ్ టెలిఫోన్ సిస్టం భారతదేశములో యేర్పరచటం ఇదే ప్రథమం.

ఇపుడు ప్రారంభించిన లైనుమీద 120 టెలిఫోనుకనెక్షన్లు ఇవ్వబడుతుంది.

ఈ పథకానికి మొత్తం 165 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడుతున్నది. దీనికి కావలసిన పరికరాలు జపాన్ నుండి దిగుమతి చేయబడ్డాయి.

తృతీయ ప్రణాళికాంతానికి అస్సన్‌సాల్- దిబ్రూగర్, జలంధర్ శ్రీనగర్ (పఠాన్‌కోట్, జమ్మూ మీదుగా), అంబాలా- సిమ్లా-చాండ్‌గర్, కలకత్తా- ఖరగ్పూరు మైక్రోవేవ్ సిస్టంమీద నిర్మించే లైనులు దాదాపు పూర్తి అవుతాయి. ఢిల్లీ-జయపూరుకు లైను వేయుటకు తగిన హామీగిరోరకు ఆర్డర్లు పంపారు. హల్దియ ప్రణాళికా కాలములో ఈ లైనును బొంబాయికి కలుపుతారు.

ఒకరకమయిన మైక్రోవేవ్ పరికరాల నిర్మాణం బెంగుళూరులోని టెలిఫోను ఇండస్ట్రీస్ కర్మాగారములో ప్రారంభమైంది. యితర రకాల ఉత్పత్తిపరిశోధనలుజరుగుతున్నాయి.

ఢిల్లీ, కలకత్తాల మధ్య వార్తాప్రసార సౌకర్య నిరంతరాయంగా సాగే అవకాశం చిక్కుతుంది.

వెనుకటివలెగాక అస్సాంకు కూడా బయటి రాష్ట్రాలతో నిరంతరాయంగా టెలిఫోన్ వార్తాప్రసార సౌకర్యము లభిస్తుంది.

అస్సాం- దిబ్రిగర్ లైనుమీద 8 వ దల టెలిఫోను కనెక్షన్లు ఇవ్వబడుతుంది.

నిమిషానికి 125 చొప్పున ప్రపంచజనాభా పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెం 4

ప్రపంచ జనాభా నిముషానికి 125 మంది చొప్పున పెరుగుతున్నది. ఈ లెక్కలో రోజుకు 180 వేల మంది పుడుతున్నారు. 1900 సంవత్సరంలో రోజుకు జనాభాసంఖ్య 40 వేలుండేది. రానున్న 35 సంవత్సరాలలో 7 వేల మిలియనలకు ప్రపంచ జనాభాపెరుగవచ్చు. సమితి సర్వే ప్రకారం ప్రపంచపు నివాసయోగ్యమైన భూమిలో భారతదేశమందు 2 శాతం కలదు. ప్రపంచ జనాభాలో 15 శాతం జనము భారత దేశములో ఉన్నారు.

19 వ శతాబ్దంలో భారత దేశ జనాభా పెరుగుదల మందకొడిగా ఉండెను. ఉన్నతి 20 వ శతాబ్దం ప్రారంభం వరకు ఉండెను, 1891 లో భారత దేశ జనాభా 286 మిలియన్ లు, 1921 లో ఇది మరో 15 మిలియన్లకు పెరిగింది.

ఈ శతాబ్దపు రెండవ అర్ధభాగము నుండి భారతదేశ జనాభా అధికంగా పెరుగుతున్నది. ఈ శతాబ్దం ముగిసే వరకు ఇది 900 మిలియన్ లుకావచ్చు.

మధ్యప్రదేశ్‌లో గుత్తధాన్య సేకరణకు ప్రభుత్వ నిర్ణయం

ముఖ్యమంత్రి డా॥ డి.పి. మిశ్రా వెల్లడి

భూపాల్, డిసెం 4

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం గుత్తధాన్య సేకరణకు నిర్ణయించింది ఈ నిర్ణయాన్ని అనుసరించి ప్రభుత్వం మిల్లులు, మార్కెట్లనుండి మొత్తంగా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనివేస్తుంది. నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో రాష్ట్రముఖ్యమంత్రి డాక్టర్ డి. మిశ్రా ఈ సంగతిని వెల్లడించారు.

వీటితోపాటు గ్రామాల స్థాయిలో రైతుల నుండి పప్పును నిర్బంధముగా సేకరిస్తారని, బరిస్ పంటలు కూడా మొత్తం దెబ్బతిన్నాయని, ప్రస్తుత పరిస్థితులలో మన స్వయం శక్తి పైనే ఆధారపడివుండాలని ఆయన చెప్పారు.

కొన్నలను గుత్తాసేకరణ చేయడానికి ప్రభుత్వం ఆదేశాలను జారీచేసింది కొన్నల ప్రతిక్వింటాల్ ధరను రు. 40 నుండి రు 45కు పెంచింది.

ప్రభుత్వము అన్నివిధాలా ధాన్యం కొరతను ఎదుర్కొడానికి చర్యలను తీసుకొంటుంది. అయినా శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే ప్రభుత్వము చట్టవిరుద్ధంగా నడిచే ప్రజలపై కఠిన చర్యలను తీసుకుంటుంది, ఆహార అధికోత్పత్తికోసం వివిధ రకాల ప్రణాళికలను అమలుచేయగలదని ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా వివరించారు.

ఖరీఫ్ భూమిలో 49 లక్షల ఎకరాలను ప్రయివేటు వ్యవసాయదారులు 15 లక్షల ఎకరాలను ప్రభుత్వము అరవముగా సాగుబడి క్రింద తీసుకరావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి దీనికోసం ప్రభుత్వము ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీచేయగలదని ఆయన చెప్పారు.

మీ నీరును వృధా చేయకండి

వ్యవసాయదారులకు విజ్ఞప్తి

మాచే తయారుచేయబడిన ఆర్. సి. సి. సిమెంటు పైపులను జిల్లాపరిషత్తు, పంచాయతి సమితులు, పబ్లిక్ వర్క్స్ శాఖలందు కూడా సప్లయిచేయుచున్నాము.



సంప్రదించండి:

ఎన్. ఆర్. రుద్ర సిమెంటు పైప్స్ కంపెనీ

కొత్తపల్లి; జి. కరీంనగరం.

హవాలారు అబ్దుల్ హమీదు పుతుల యుద్ధదీక్ష

న్యూఢిల్లీ, డిసెం 4

పాకిస్తాన్ సంఘర్షణలో విరోధి ట్యాంకులను మూడింటిని ధ్వంసంచేసి యుద్ధభూమిలో ప్రాణాలర్పించిన హవల్దార్ అబ్దుల్ హమీద్ ముగ్గురు కుమారులు తండ్రి మరణానికి ప్రతీకార చర్యతీసికోవాలని దృఢనిశ్చయులైనారు.

వారి నిర్ణయాన్ని హమీద్ తమ్ముడు మహమ్మద్ ఉస్మాన్ విన్నవించి కలిసి తెలియజేశారు.

పారిశ్రామిక వ్యవసాయక ప్రదర్శనం

నల్లగొండ

(హైద్రాబాద్ ఎగ్జిబిషన్ సొసైటిచే ఏర్పరచబడినది)

12 డిసెంబర్ నుండి 27 డిసెంబర్ 1965 వరకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అర్థికశాఖామాత్యులు

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి

12-12-65 సాయంత్రం 5 గంటలకు ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తారు

నల్లగొండలో స్టాల్స్ ఏర్పరచదలచినవారు హైద్రాబాద్ ఎగ్జిబిషన్ సొసైటి చైర్‌మెన్ లేక నల్లగొండ మున్సిపాలిటీ చైర్‌మెన్ లేక కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అసిస్టెంట్ డైరెక్టర్ నల్లగొండతో సంప్రదించండి.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్న తనములో వెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణంగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయముకాక విసుగు చెందినయెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) చాల విధములైన గుప్త రోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యవ్వనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరములయొక్క బలహీనతకు మందులవల్ల నేగాక విద్యుచ్ఛక్తియంత్రములవలన కూడ బాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము
ఉ॥ 8 గం॥ 1 గం॥ సా॥ 4 గం॥ 9గం.

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున
సికింద్రాబాద్.

కావలెను

అనుభవంగల టర్నర్ అండ్ మైకేర్: వ్యక్తిగతంగా సంప్రదించండి:

దక్కన్ స్టేన్‌లెస్ స్టీల్ అండ్ వైర్ ఇండస్ట్రీస్
19/4, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

జైజవాన్! జైకిసాన్!
రైతులకు శుభవార్త
Phone No: 75204



Reddy Engineering Works
రెడ్డి ఇంజనీరింగ్ వర్క్స్
(ప్రో:- S గోపాల్ రెడ్డి)
మాన్యుఫాక్చరర్స్:
సునంద ఆయిల్ ఇంజన్ 5 HP.
మరియు సునంద చెక్కు కవర్లు
8666-A మోత్కుగూడెం రోడ్డు
సికింద్రాబాద్-ఆం॥ప్ర,
—PIONEER

రేపటినుండి గురువారం వరకు
మా॥ 11-15కు ప్రత్యేక ఆటలు:

పల్నాటియుద్ధం
సరి కొత్త కావ్యం

డా॥ నాగేశ్వరరావు పరలక్ష్మి, కీ. శే. కన్నాంబ, డాక్టర్ సుబ్బారావు, లింగమూర్తి.
దర్శకత్వం: ప్రసాద్

ఆషా టాకీస్
కాచిగూడ, హైదరాబాద్
తగ్గింపు రేట్లపై

చాంద్ర విశ్వావసు నం॥

మార్గశిర శుద్ధ ద్వాదశి
రా 9-27 అశ్విని రా 1-54
రాత్ర 9-49 మొ: 11-27 వరకు
(శాలివాహన శకము: 14-9-1887)
5-12-1965 ఆదివారము

చాంద్ర విశ్వావసు నం॥

మార్గశిర శుద్ధ త్రయోదశి
రా 2-32 తరువాత రా 1-39
ఉత్ర 11-24 మొ: 12-59 వరకు
హనుమద్వ్రతం
(శాలివాహనశకము: 15-9 1887)
6-12-1965 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

5 డిసెంబరు 196 ఆదివారం

తిరిగి పాకిస్తాన్ దాడి

—0—

రాజస్థాన్ లోని తనాట్ ప్రాంతంలో కొన్ని చోట్ల పాకిస్తాన్ దాడి జరుపుచున్నదని, యీ దాడి యింకను కొనసాగుచుండవచ్చునని రక్షణ శాఖామంత్రి శ్రీ వై. బి. చవాన్ మొన్న లోకసభలో ప్రకటించినారు. రాజస్థాన్‌లోని బార్మర్ సెక్టరులో పాకిస్తాన్ సైన్యాల కేంద్రీకరణను గూర్చి ఒక ప్రకటన చేయుచు రక్షణ శాఖామంత్రి శ్రీ చవాన్ లోకసభలో పాకిస్తానీ దాడిని గురించి వెల్లడించినారు. రాజస్థాన్‌లోని తనాట్ ప్రాంతంలో పాకిస్తాన్ జరుపుచున్న దాడి పూర్తిబలంతో యుద్ధవిరమణను అతిక్రమించడమేనని, మనము యీ దాడిని యెదుర్కొనగల పరిస్థితిలో ఉన్నామని రక్షణ శాఖామంత్రి శ్రీ చవాన్ లోకసభ ప్రకటనలో తెలిపినారు. పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను పూర్తి బలంతో అతిక్రమించి మన ప్రాంతాలమీద పెద్ద యెత్తున దాడి జరుపడము నిజానికి మనకు ఆశ్చర్యము కలిగించవలసిన అవసరము లేదు. ఎందుకనగా గడచిన సెప్టెంబరు నెల 23 వ తేదీ తరువాత నుండి యుద్ధ విరమణ రేఖ అతిక్రమించబడని రోజులేదు; ప్రతి రోజు పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించుచున్నది.

యుద్ధవిరమణ అమలులోనికి వచ్చిన తరువాతనే పాకిస్తాన్ మన భూభాగాలలోని 18 స్థావరాలను వశపరచుకున్నదని. యిప్పుడు సైనిక బలాలను కేంద్రీకరించి యీ స్థావరాల మీద తన దురాక్రమణను గట్టి పరచడానికి ప్రయత్నించుచున్నదని రక్షణ శాఖామంత్రి లోకసభ ప్రకటనలో స్పష్టపరచినారు. ఈ ఉద్దేశ్యముతోనే రాజస్థాన్‌లోని బార్మర్ సెక్టరుకు యెదురుగా పాకిస్తాన్ పెద్ద యెత్తున తన టాంకు బలాన్ని, ఆర్టిలరీని, ఇన్‌ఫెంట్రీని కేంద్రీకరించినదని, అయితే పాకిస్తాన్ జరుపుచున్న యీ దురాక్రమణ ప్రయత్నాన్ని మనము యెదుర్కొనగలమని శ్రీ చవాన్ వివరించినారు. యుద్ధ విరమణ రేఖను అతిక్రమించడమేగాక యుద్ధవిరమణ రేఖ పొడవునా పెద్దయెత్తున సైనిక బలాలను కేంద్రీకరించి పాకిస్తాన్ మన సరిహద్దుల మీద ఉద్రిక్తతను పెంచడము తీవ్రమైన విషయము. పాకిస్తాన్‌కు యుద్ధోన్మాదము తగ్గలేదని, దురాక్రమణ చర్యల కొరకు పాకిస్తాన్ విఫల ప్రయత్నాలను చేయుచున్నదని స్పష్టమగుచున్నది.

రాజస్థాన్‌లోని తనాట్ ప్రాంతంలో పాకిస్తాన్ ప్రారంభించిన దాడిని గురించి మన మిత్రరాజ్యాలకు తెలిపినట్లు గూడ రక్షణ శాఖామంత్రి శ్రీ చవాన్ వెల్లడించినారు. ప్రత్యేకించి రష్యా, అమెరికాలు పాకిస్తాన్ దాడిని గురించి తెలుసుకొనడము చాల అవసరము. భారత-పాకిస్తాన్ దేశాలమధ్య ఉన్న వివాదాలు శాంతియుతముగా పరిష్కారము కావలెనని రష్యా, అమెరికాలు కోరుచున్నవి; అవి అందుకొరకు ప్రయత్నాలు గూడ జరుపుచున్నవి. అందువలన యీ రెండు దేశాలు పాకిస్తాన్ ఉద్దేశ్యాలను, పెకింగ్ పాలకుల సలహా ప్రకారము పాకిస్తాన్ పాలకులు జరుపుచున్న కుటిలయత్నాలను జాగ్రత్తగా గమనించవలసి యున్నది. ఒక వైపున కాశ్మీరు సమావేశాలకు అంగీకరించి మరొక వైపున ఆ సమావేశము సాధ్యము కానటువంటి వాతావరణాన్ని సృష్టించడానికి పాకిస్తాన్ కుట్రలు జరుపుచుండడము సామాన్యమైన విషయము కాదు; దీని వెనుక చైనా, పాకిస్తాన్‌ల కుట్ర కనుపించుచున్నది. సమావేశాలు, సంప్రదింపుల సంగతి యెట్లున్నప్పటికిని మన దేశము మాత్రము శత్రువులను యెంతమాత్రము విశ్వసించజాలదు.

—

కాశ్మీర్‌లో కాందిశీకుల కయి 12 వేల దుస్తుల సేకరణ

కేంద్ర సహాయక సంఘంచే భూరివిరాళం

న్యూఢిల్లీ, డిసెం 4

జమ్మూ, కాశ్మీర్‌లో అగ్రగామి స్థావర ప్రాంతాలనుంచి వచ్చిన కాందిశీకులకు ఇచ్చేనిమిత్తం 12వేల దుస్తులు గల 80 బేళ్ళను కేంద్ర సహాయక సంఘము అధ్యక్షులు ఆచార్య కె. బి. కృపలానీ భారతప్రభుత్వ పునరావాస కల్పన శాఖ మంత్రి శ్రీ మహావీర్ త్యాగికి అందజేశారు. ఈ విరాళం స్వీకరిస్తూ కేంద్రమంత్రి శ్రీ మహావీర్ త్యాగి కేంద్ర సహాయక సంఘం ఈ దుస్తులను సేకరించి కాశ్మీరులో కాందిశీకులకు విరాళముగా ఇచ్చినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

కేంద్ర సహాయక సంఘానికి శ్రీ కృపలానీ అధ్యక్షులు ఆయన ఈ సంఘము తగవున ఈ దుస్తుల బేళ్ళను కేంద్ర మంత్రికి విరాళముగా సమర్పించడం జరిగింది.

డిశంబరు 15 లోపల స్మిత్ తిరుగుబాటు ప్రభుత్వం అణచివేత

జరుగనిచో బ్రిటన్‌తో తెగదెంపులు చేసుకొంటామని ఆఫ్రికాదేశాల హెచ్చరిక

ఆదిస్ అబాబా, డిసెంబరు 4

రొడీషియా తిరుగుబాటు ప్రభుత్వాన్ని డిసెంబరు 15 వ తేదీలోపల అణచివేయకపోయినట్లయిన ఆఫ్రికా ఐక్యరాజ్యసంస్థ సభ్యదేశాలు బ్రిటన్‌తో దౌత్యసంబంధాలను తెంచుకొంటాయని ఈ సంస్థ సభ్యదేశాల విదేశాంగమంత్రులు బ్రిటన్‌ను హెచ్చరించినట్లు అధికారప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఆఫ్రికా ఐక్యరాజ్య సంస్థ మంత్రులు అరుగంటలపాటు చర్చించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చినట్లు కూడా అధికార ప్రతినిధి చెప్పారు.

ఆఫ్రికా ఐక్యరాజ్య సంస్థ సభ్యదేశాల సమావేశాన్ని రాజధాని సెలాసీ పార్థించారు. రొడీషియా సోదరులను ఉద్దరించుటకు అభిప్రాయ భేదాలను విస్మరించాలని ఆఫ్రికాదేశాలకు సెలాసీ విజ్ఞప్తి చేశారు. ఇది రొడీషియాలోని 40లక్షల ప్రజలసమస్యమాత్రమే కాదని మానవప్రాణిమనుగడకు సంబంధించినదని వీరు అన్నారు.

అన్నిఆఫ్రికారాజ్యాలు పూనుకొనేట్లయితే ఎంతటి త్యాగానికయినా ఇథియోపియా సిద్ధమేయదన్నారు.

ప్రస్తుతము రొడీషియాలో ఉన్న బ్రిటిష్ గవర్నరుస్థానే ఇయాన్ స్మిత్-మారుంచినవారిని గవర్నరుగా నియమించడానికి ఎలిజబెత్ రాణి నిరాకరించినట్లు లండన్‌లో అధికారప్రకటన వెలువడింది.

దక్షిణాఫ్రికా నీగ్రోలకు సహాయం

దక్షిణాఫ్రికాలో శ్వేతజాతుల జాత్యహంకారానికి బలి అవుతున్న నీగ్రోప్రజలకు సహాయము చేయాలని ఐక్యరాజ్యసమితి సహాయ నిధిని ఏర్పరచాలని భారతదేశముతోపాటు 28 దేశాలు కోరాయి.

దక్షిణ ఆఫ్రికాలో జాత్యహంకారంపై ఐక్యరాజ్యసమితి రాజకీయ కమిటీలో చర్చ జరుగుతున్నది.

ఈ సందర్భములో ఈ విజ్ఞప్తి తీర్మానరూపంలో ప్రతిపాదించబడింది.

చైనా సార్టెటు వద దొంకిన డాకుమెంటు

లక్నో, డిసెం 4

ఇండియా-టిబెట్ సరిహద్దులో నవంబరు 28వ తేదీన ఉత్తర ప్రదేశ్ సాయుధ పోలీసులచే పట్టుబడ్డ చైనా సార్టెటు వద్ద ఒక ఆటోమ్యాటిక్ రైఫిల్ కొన్ని డాకుమెంట్లు దొరికాయని నిన్న ఇక్కడికి అందిన విశ్వసనీయ వార్తల వల్ల తెలియ వచ్చింది.

చైనా వారు భారత భూభాగంలోకి చొచ్చుకొని చామోలీ జిల్లాలోని గ్యాన్సిలీ అను ప్రదేశం వరకు రాగానే పోలీసులు ఈ సార్టెటును పట్టుకొగలిగారు.

కామన్వెల్తు నుండి భారత దేశం వైదొలగాలి

రాజ్యసభలో అనధికార తీర్మానం ప్రతిపాదన

కొత్తఢిల్లీ, డిసెంబరు 4

భారత-పాకిస్తాన్ వివాదంలో, పాకిస్తాన్ యెడల పక్షపాతబుద్ధితో వ్యవహరిస్తున్న బ్రిటన్ ప్రభుత్వ వైఖరిని నిన్న రాజ్యసభలో పలువురు సభ్యులు తీవ్రముగా విమర్శించారు.

భారతదేశం కామన్వెల్తు నుండి వయదొలగాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ మోహన్ ధరియా ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నిన్నచర్చ జరిగింది- కొందరుసభ్యులు దీనికి వ్యతిరేకముగానూ, మరికొందరు అనుకూలముగానూ ప్రసంగించారు.

భారత- బ్రిటన్ సంబంధాలకు, కామన్వెల్తు దేశాల మధ్య సంబంధాలకు పోటీ పెట్టడము గాని, రెంటి మధ్యవున్న తేడాను గమనించక పోవటంగాని తగదని కొందరు సభ్యులు అన్నారు. కామన్వెల్తులోని బలమయిన రాజ్యాలలో భారతదేశం ఒకటికనుక, మన పలుకుబడిని వినియోగించి తన వైఖరిని మార్చుకొనేట్లు లోటి కామన్వెల్తు రాజ్యాలు బ్రిటన్‌పై వత్తిడి తెచ్చేట్లు చూడాలని కూడా వీరు సూచించారు.

తీర్మానంపై చర్చ నిన్నంతా జరుగుతూనే ఉన్నది విదేశాంగ మంత్రి రోజాంతాసభలో వున్నా, లేదిమాట్లాడలేదు, అవసరమయినపుడు వివరణలు కూడా యివ్వలేదు

చర్చకుతానున్న అనధికార చర్చల దినానికి వాయిదా వేసేట్లు కమూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్ గుప్త యత్నించారుగాని లాభము లేక పోయింది.

ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 4

భారత ప్రధానమంత్రి డిసెంబరు 11వ తేదీన ఉదయము 10-00 గంటలకు కొత్తఢిల్లీనుండి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. స్వాగత సత్కారము తర్వాత ఆయన రాజభవనానికి వస్తారు. ఆరోజు ఉదయము 11-15గంటలకు రామచంద్రాపురములో భారీ విద్యుత్పరికరాల ప్లాంటుకు ప్రారంభోత్సవము చేస్తారు. అ తరువాత టాపులేని జీపులో ఫ్యాక్టరీ ఆవరణను పరిశీలిస్తారు. సాయంత్రము 3-15గంటలకు బాక్సైట్ హోల్‌లో అబుల్ కలాం ఆజాద్ ఓరియంటల్ రీసర్చి సంస్థ సభ్యులను, లుక్షుద్దవులా ఓరియంటల్ రీసర్చి సంస్థ సభ్యులను ప్రధానమంత్రికి పరిచయము చేస్తారు. ఆతరువాత దిగువ పుస్తకాలను ఆవిష్కరిస్తారు డాక్టరు మూర్త జానిద్దీన్ రచన మౌలానా ఆజాద్ లిటిరియన్ ఛాట్స్, కుమారి కనుమతి రచన: ఖుతుబుషాహి రాజుల ఆధ్వర్యములో తెలుగు సాహిత్యం, డా॥ సయ్యాదా జాఫర్, రచన: ముస్లిం సమాజాన్, శ్రీ సయ్యద్ అహబుల్లాఖాదరీ రచన: బహదూర్ నామా.

వివిధదేశాలయ సంఘాలు, సంస్థలు రాజభవన్‌లో సాయంత్రము 4-00 గంటలకు ప్రధాన మంత్రికి బంగారం సమర్పిస్తారు మునిసిపల్ కార్పొరేషన్ వారు సాయంత్రము 5-10గంటలకు ఫతేమైదానములో సన్మానము జరుపుతారు. తిరుమల తిరుపతి దేవస్థానమువారు కూడ బంగారము సమర్పిస్తారు. సాయంత్రము 5-30 నుంచి సాయంత్రము 6-15గంటలకు ప్రధాన మంత్రి విలేకరులతో మాట్లాడుతారు. ఆ తర్వాత జాతీయ రక్షణనిధి సహాయార్థము, విజయవాడలోని మైదానములో సాయంత్రము 7-00 గంటలకు శ్రీ ఎన్. టి. రామారావు సమర్పించే వినోద కార్యక్రమాన్ని ఆయన తిలకిస్తారు.

ప్రధాన మంత్రి డిసెంబరు 11 వ రాత్రి 8-00 గంటలకు బేగంపేట విమానాశ్రయమునుండి బయలుదేరి నాగార్జున సాగర్‌కు వెళ్తారు. అక్కడ రాత్రి 8-45 గంటలకు జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు.

డిసెంబరు 12వ ఉదయము 8-00 నుండి ఉదయము 10-00గంటలవరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తారు. ఉదయము 11-30 గంటలకు నాగార్జున సాగర్ నుండి విమానములో బయలుదేరి రాత్రి 12 గంటలకు తిరిగి వెళ్తారు. ఉదయము 11-40 గంటలకు పేపరు మిల్లును సందర్శిస్తారు. మధ్యాహ్నము 2 30 గంటలకు అక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సాయంత్రము 4-00 గంటలకు బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారు. అ తరువాత బహిరంగసభలో ప్రసంగిస్తారు.

డిసెంబరు 13వ ఉదయము 7-25 గంటలకు సింహాచలము దేవాలయాన్ని సందర్శిస్తారు. తర్వాత ఉదయము 8-30 గంటలకు కొత్తముడి ఇనుము వినియోగ ప్లాంటుకు ప్రారంభోత్సవము చేస్తారు ఉదయము 9-30గంటలకు విశాఖపట్నంనుండి విమానములో బయలుదేరి న్యూఢిల్లీ వెళ్తారు.

రు. 65వేలతో బ్యాంకు క్లర్కు పరారి

న్యూఢిల్లీ, డిసెం 4

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక బ్రాంచిలోని ఒక క్లర్కు గత రాత్రి రు. 65వేలు తీసుకొని మాయమయ్యాడు.

పటేల్ నగర్‌లోని బ్రాంచిలో ఈ అపహరణ జరిగింది. ఈ బ్యాంకు ఉదయం, సాయంత్రం పనిచేస్తుంది. ఈ క్లర్కుకై పోలీసులు గాలిస్తున్నారు.

అండమాన్ నికోబార్ దీవుల పేరుమార్పు

పార్లమెంటులో శ్రీ కామత్ అనధికార తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

అండమాన్ నికోబార్ దీవులకు శ్రీ సుభాస్ చంద్రబోస్ సూచించినట్లు స్వరాజ్య, షాహీద్ ద్వీపాలని పేరు పెట్టాలని ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ హెచ్. వి. కామత్ లోకసభలో ఒక అధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సమస్యను సానుభూతితో పరిశీలించిన తర్వాత ఒక నిర్ణయానికి వస్తుందని ప్రభుత్వ హామీనిచ్చిన తర్వాత, సభ్యులు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

రాజ్యాంగ చట్టాన్ని, ఇందుకనుగుణముగా సవరించాలని శ్రీ కామత్ ప్రతిపాదన సాధ్యాసాధ్యం దీనిపై రెండు గంటల పాటు చర్చ జరిగింది.

కీర్తిశేషులయిన నాయకుల స్మారక చిహ్నాల నేర్పరచటంలో వేలాదికి అన్యాయం జరుగుతున్నదని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు.

చర్చకు సమాధానం చెబుతూ, హోంశాఖ సహాయమంత్రి, ఇదేవిషయము పార్లమెంటులో లోగడ పలుసార్లు చర్చకు వచ్చినదనీ, ఈ సూచనలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందని కీర్తిశేషులు పంతిట్ పంత్ కూడా చెప్పిన విషయాన్ని సభ్యులకు గుర్తు చేశారు.

సుభాసులోను ప్రస్తావన వచ్చినపుడల్లా ప్రభుత్వం చిరాకు పడటానికి కారణమేమిటని కమ్యూనిస్టు నాయకులు శ్రీ హిరేన్ ముఖర్జీ అడిగారు.

నేతాజీ నిర్వహించిన పాత్రను ప్రభుత్వం వారు చిన్న చూపు చూస్తున్నారని లెంగాలీలు భావిస్తున్నారని స్వతంత్ర సభ్యులు శ్రీ ఎన్. సి. చటర్జీ అన్నారు.

ఈ ద్వీపాలనుండి వచ్చిన సభ్యులు శ్రీ నిరంజన్‌లాల్ ప్రసంగిస్తూ యీ దీవుల పేర్లు ఆ ద్వీపవాసులు పెట్టుకొన్నవనీ, వాటిని మార్చరాదనీ అన్నారు

చర్చలో కలుగజేసుకుంటూ, రేడియో సమాచారశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీ, నేతాజీని చిన్న చూపు చూస్తున్నామనటము నిజము కాదన్నారు. అవసరమైతే నెహ్రూ, గాంధీ జయంతికి ప్రత్యేక ప్రసారాలను చేసినట్లే తమ మంత్రిత్వశాఖ సుభాసు జన్మదినోత్సవ సందర్భములోకూడా ప్రత్యేక ప్రసారాలు చేస్తుందని అన్నారు.

హోంశాఖ సహాయమంత్రి శ్రీ పాధీ ప్రసంగిస్తూ నేతాజీని ప్రభుత్వము చిన్నచూపు చూడడము లేదన్నారు; వారంటే తమకెంతో గౌరవము ఉన్నదన్నారు.

ముఖ్యమంత్రికి
శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్
బంగారం విరాళం

హైదరాబాద్, డిసెంబర్ 4

ఆంధ్రజ్యోతి మ్యానేజింగ్ డైరెక్టరు శ్రీ కె. యల్. యన్. ప్రసాద్ 618 గ్రాముల బంగారాన్ని బంగారు బిస్కట్లలో పెట్టుబడికిగాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డికి అందజేశారు.

విజయవాడ వెంకటరామయ్య సేఠీ మరియు శ్రీమతి అట్లూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీయుతులు కాళ్ళని ఉమామహేశ్వరరావు, (పెదపాడు), ఏలూరు కలెక్టరు ఆంజనేయులు తరపున 186 గ్రాముల బంగారు ఆభరణాలుకూడా ఆయన ముఖ్యమంత్రికి అందజేశారు.

కానివ్వండి, ఏమవుతుందో చూద్దాం

విశ్వవిద్యాలయ సవరణ బిల్లుల్ని గురించి ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెం 4

ఆంధ్రప్రదేశ్ లోని మూడు విశ్వవిద్యాలయాల చట్టాలను సవరిస్తూ రాష్ట్రప్రభుత్వం కావించిన శాసనాలను గురించిన ప్రభుత్వవైఖరిని వివరముగా కేంద్ర విద్యామంత్రి శ్రీ దాన్లాకు, ఇతరరాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసినట్లు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తెలియజేశారు.

రాష్ట్ర ఉభయ శాసన సభల్లోనూ ఆమోదించబడిన సవరణ బిల్లులిగట్టిగా అలవరుస్తూ ముఖ్యమంత్రి నేడు సమర్థన ప్రసంగం గావించారు. నేడు ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు సవరణ బిల్లులను అనులవరచవలదనికోరుతూ యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ ప్రవాస్తున్నట్లు వెలువడిన వార్తను ప్రస్తావించారు. అప్పుడు సభలో ఉన్న విద్యామంత్రి శ్రీ అద్దూరు బలరామిరెడ్డి (ఈ బిల్లుల్ని ప్రతిపాదించినది చర్చలకు ఆహ్వానిచ్చినది న్యాయశాఖా మంత్రి శ్రీ వి. వి. వరదారావు.) సవరణ బిల్లుల్ని గురించి అధికార పూర్వకమైన వర్తమానాలేమీ ప్రభుత్వానికితేరలేదన్నారు

ఇతరులో ముఖ్యమంత్రి సభామందిరంలో ప్రవేశించారు ఆయన వెంటనే అందుకొని 'మొత్తానికి కొంత వ్యవహారము పడిచిందికదా, ఏమవుతుందో చూద్దాం' అన్నారు,

అంతర్ విశ్వవిద్యాలయ సంఘం స్థాయీ సంఘం ఈ సవరణల దృష్ట్యా మూడు యూనివర్సిటీల పరిగణనను రద్దుపరచాలని సిఫారుచేసి ఉన్న విషయంకూడా శాసనసభలో ప్రస్తావించబడింది.

దానిపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ "అంతర్విశ్వవిద్యాలయ బోర్డు తెదిరింపులకు ఇక్కడ అడిసేవారెవ్వరూ లేరని చెబుతున్నాను అసలు విషయాలన్నింటినీ బోర్డువారు సాకల్యముగా పరిశీలించడం అవసరం" అన్నారు.

అవసరమైతే విశ్వ విద్యాలయాల సవరణ బిల్లుల వ్యవహారము ముఖ్యమంత్రుల సమావేశంలోనే తాను వివరిస్తానని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఇందులో గౌరవప్రతిష్ఠల ప్రమేయమేమీలేదు, వ్యవహారం సాగుతున్నదికదా, ఏమవుతుందో చూద్దాం అని అని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

—

ఈయేడుతొలి 6నెలల్లో కేంద్రాదాయం

రు. 841 కోటు ఇన్కంటాక్సు వెడి

న్యూఢిల్లీ, డిసెం 4

1965-66 సంవత్సరం మొదటి ఆరు నెలల్లో- అంటే సెప్టెంబరు ఆఖరు వరకు-కేంద్రప్రభుత్వానికి రు.841 08 కోట్ల ఆదాయం సమకూరింది.

క్రిందటేడు ఇదే కాలవ్యవధికి రు 728 99కోట్లు ఆదాయం సేకరణ మాత్రమే జరిగింది.

ఒక్క సెప్టెంబరు నెలలో చేకూరిన ఆదాయమే రు, 187.76 కోట్లు. క్రిందటిసంవత్సరం ఆదేనెలలో రు 169 92 కోట్లు చేకూరింది.

అమెరికన్ హెలికాప్టర్ కూలి 8 మంది మరణం

సైగాన్ డిసెం 4

వైనికులను తీసుకుపోతున్న హెలికాప్టర్ ఒకటి సాగాన్‌కు 27 మైళ్ల దూరములో కూలిపోయి అందులో ఉన్న 18 మంది చనిపోయినారని ఒక అమెరికన్ అధికారి వల్ల తెలియవచ్చింది.

ఈ హెలికాప్టరు వియత్ కాంగ్ గెరిల్లాలచే కూల్చివేయ బడియుండవచ్చునని తెలుస్తున్నది.

తూర్పుజర్మనీ డిప్యూటి ప్రధాని ఆత్మహత్య

బెర్లిన్, డిసెం 4

తూర్పుజర్మనీ డిప్యూటి ప్రధాని, వర్తకాశాఖ సంఘ అధ్యక్షుడునగు డా॥ ఉంచ్ పవెల్ విన్న ఆత్మహత్య చేసికొన్నాడని అధికార రీత్యా వెల్లడి చేశారు. ఆయన వయస్సు 48 సంవత్సరాలు.

సైనిక ఉపసంహరణ అమలుకు సమితి సైనికబృందం

భారత పాకిస్తాన్ దేశాలలో రెండు నెలలు ఉండగలదని ఉథాంట్ వెల్లడి

ఐక్యరాజ్యసమితి, డిసెం 4

భారత పాకిస్తాన్ సైన్యాలను వెనుకకు ఉపసంహరింప చేయాలన్న అంశంలో వైఖరి తెలిసిన దినగేడియర్ జనరల్ తులియొ మరాలియో నాయకత్వాన అరుగురు సభ్యులున్న జట్టు ఒకటి భారతపాకిస్తాన్ దేశాలలో రెండునెలల పాటు ఉంటుందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న చెప్పారు.

భద్రతా సమితి సెప్టెంబర్ 20వ తేదీ తీర్మానంలో సూచించినట్లు 1965 వ సంవత్సరం ఆగస్టు 5వ తేదీకి పూర్వమున్న స్థావరాలకు ఉభయ పక్షాల సాయుధబలాలను ఉపసంహరింప చేయటమే ఈ జట్టు కర్తవ్యమనీ, ఇటువంటి చర్య అత్యవసరమైతే కనుక తాము ఇందుకు పూనుకున్నామని కార్యదర్శి చెప్పారు.

ఈజట్టు కార్యకలాపాలకు 88 500 డాలర్లు ఖర్చవుతుందనికూడా ఉథాంట్ వివరించారు.

--o--

రాజ్యసభ సమావేశం మరో రోజు పొడిగింపు

న్యూఢిల్లీ డిసెం 4

రాజ్యసభ ప్రస్తుత సమావేశము మరొకరోజు అనగా ఈనెల 11వ తేదీ వరకు పొడిగించబడింది. వచ్చే శుక్రవారం పర్యవేటు సభ్యుల బిల్లులకు మారుగా ప్రభుత్వ బిల్లులే పరిశీలింపబడుతాయి.

24 వ సంయుక్త వారం

ఆటలు: 2-00, 6-00, 9-45.
మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లిరిక్.

నేడే చూడండి:
అసమానమైన గాథా చిత్రం
మోహన్ సేగల్స్:
'న్యూఢిల్లీ'
కొత్త ప్రింటు

కా॥ వైజయంతిమాల, కిషోర్ కుమార్ నాజిర్ హుసేన్, రాధాకృష్ణన్, జలీల్ వాసాపల్లికర్.
సంగీతం: శంకర్ జైకిషన్
లిబర్టీ- హైదరాబాద్
రోజు 8 ఆటలు: 8-30, 6-30, 9-30
—శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి
ఫిల్మాలయాస్ వారి:
లీడర్
(ఈస్ట్‌మన్ కలర్)
దర్శకత్వం: రామ్‌ముఖర్జీ సంగీతం: నౌషాద్
కా॥ దిలీప్ కుమార్, వైజయంతిమాల, హిరాలాల్, జయంతి.
విజయలక్ష్మి- అమీర్‌పేట్
నేడు 4 ఆటలు: 11-30, 2-45, 6-15, 9-30

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

5—12—1965 ఆదివారము

రష్యన్ చిన్నకథలు

తర్పీదు

పెళ్ళిశాక ముందు నేడు మంచి ప్రపంచ జ్ఞానంగలవాడినని, దృఢ మనస్కుడనని అనుకునేవాడిని. గొప్ప మిలిటరీ జనరల్ నుశాక పోయినా జీవితములో ఉన్నత పదవులను పొందగలననీ, కనీసం ఉత్తమమైన భర్తను కాగలనని అనిపించేది.

కాని నాభార్య, నాకున్న ఆ భ్రమలనన్నిటినీ త్వరలోనే తొలగించి వేసింది. నేను ఎందుకూ పనికిరాని వాడనై పోయాను. ఫ్యాషన్లు, అంటే ఏమిటో నాకర్థం అవడంలేదు. ప్రజలను కూడా అర్థం చేసుకోలేక పోతున్నాను. నాకు తర్పీదు అవసరమైంది అనిపించింది అందరికంటె ఎక్కువగా నాభార్యకే నేను కృతజ్ఞుడనయి వున్నాను.

మా వివాహం అయిన మర్నాటి నుంచే నాకు తర్పీదు ఇచ్చే కార్యక్రమము ఆరంభమైంది. నాభార్య స్కూలు నుంచివస్తూనే (ఆమె ఒక పంతులమ్మ లెండి) ఒక డాయింగు పేపర్ తీసుకు వచ్చి ఇలా అంది.

"వాస్యా" ఇవ్వాళ మీరుమాక్లాస్ గోడ వార్తా పత్రికను తయారుచేసి పెట్టాలి" ఆ వార్తా పత్రిక పేరు "యోజిక్".

"అయ్యో భర్మ, నాకు డాయింగు అంటేనే తలనొప్పి. చిన్నప్పుడు నాబాధ పడలేక మా డాయింగు మాస్టారు మాక్లాసుకే రావడం మాని వేశాడు తెలుసా. అన్నాను.

చాలా బాగుంది. అయినాసరే, మీరు చిన్నప్పుడు స్కూలులో నేర్చుకొని విషయం ఇప్పుడు నేర్చుకోగల్గుతారు" అందామె.

ఏంచెయ్యను, తప్పలేదు 22 రోజులు నిద్రాహారాలు లేకుండా ప్రాక్టీసుచేసి, మంచి చిత్రకునిలాగ బొమ్మలు, డిజైనులు గీయడం నేర్చుకున్నాను. అంతట నాభార్య నన్నుతీసికెళ్ళి వాళ్ళ క్లాసు గోడ వార్తాపత్రిక సంపాదకునికి పరిచయంచేసింది. అతనిపేరు వాల్ దిక్ బెర్కెల్కిన్. మంచి చురుకైన పిల్లవాడు. అది మొదలు ఆ సంపాదకుడు 15 రోజులకొక గోడ వార్తా పత్రికను ప్రచురించడం మొదలు పెట్టాడు. నగరంలో జరిగిన గోడ వార్తా పత్రికల ప్రదర్శనలో "యోజిక్"కు ప్రథమ బహుమతి లభించింది దాని సంపాదకుడయిన వాల్ దిక్‌కు ఒక ట్రాన్సిస్టర్ రేడియో బహూకరించబడింది. ఆ సందర్భంలో ఆనాటి పాయంకాలంవారి పాఠశాలలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడింది. స్కూలు ప్రిన్సిపాల్ కళ్ళు ఆనందబాష్పాలతో జాలాసేపు కరచాలనంచేస్తూ. ఆమె తన తరగతిలో పనిలో మొదటి బహుమతి లభించదు. నాభార్య చూస్తే "నేను అనుకున్నంత పని చేశారు. మీరెందుకు పనికి రారు" అని అంటుంది.

— ఎ. సలెంకో

నమ్మకం కుదిరింది

ఒక యంత్రరూపకల్పన వేత్త వచ్చి నాకొక అద్భుతమైన విషయము చెప్పాడు.

"రెండుమీటర్ల ఎత్తువుండి ఎంతో సొగసుగా వుండే ఒక కొత్తరకంస్లాట్ మెషిన్‌ను మీరొకసారి చూడ వలసి వుంటుంది" అంటూ తాను డిజైనుచేసిన ఆ కొత్తరకం స్లాట్ మెషిన్ తాలూకు బ్లూప్రింటులకట్టను నాటేబుల్ మీద పడేసి వాటిని విప్పి చూపించడం మొదలు పెట్టాడు.

"మీరు ఒక అయిదు కోపెక్‌ల నాణాన్ని యీ స్లాట్‌లో పడవేసి మీకలను ఆ మెషిన్ ముందు పెట్టి నుంచుంటే అదిమీకలనుతాలాచక్కగా దువ్విపెడుతుంది. ఇందులో రెండు దువ్వెనలు ఒకేసారి పని చేస్తాయి. మీకలకట్టనుబట్టి అవి పని చేస్తాయి. ఒకవేళ్ళ మీది బట్టల ఆనుకొండి, అప్పుడు దువ్వెనలు పనిచేయవు ఒక గంటమోగుతుంది. మీరుస్లాట్‌లోవేసిన అయిదు కోపెక్కులూ మీకు వాపసు వ్యవడతాయి" అని వివరించాడు. ఇ

"చాలాబాగుంది! చాలా అధునిక భావన! అయితే దీన్ని ఎప్పుడు ఉపయోగించాలి అనే విషయమే మనంఆలోచించాలి" అన్నాడు.

ఆయంత్రరూపకల్పన వేత్తకు నా అభిప్రాయం ఏమిటో అర్థంకాలేదు.

నేనిలాఅన్నాను. "దీన్ని ఏసంస్థలో పెట్టినా ఉదయం 8 గంటలకే స్విచ్ ఆన్ చేసి వుంచనక్కరలేదు. ఎందుకంటే 11గంటలలోపు ఏసంస్థా తెరువబడదు. అంతకుముందు మనమీ యంత్రాన్ని స్విచ్‌ఆన్ చేసి వుంచితే పని లేని వాళ్ళంతా వచ్చి దానిచేత తలదువించుకోడం మొదలు పెడుతారు. అది మంచిదికాదు. అందుచేత మధ్యాహ్నం 12 గంటలనుంచి 2 గంటల వరకూ దాన్ని స్విచ్ ఆన్‌చేసివుంచి రెండు నుంచి మూడు వరకూ మళ్ళీ మూసి వుంచాలి ఎందుకంటే ఆ పైములో పని చేసేవారంతా భోజనాలకు పోతారు."

"అదేమిటండీ! భోజన ఇంటర్‌వల్ పైములో యంత్రాన్ని మూసిఉంచడ మెందుకండీ. దానికేమైనా భోజనము కావాలా?" అన్నాడా యంత్ర రూపకల్పనవేత్త.

"భోజనాల ఇంటర్‌వల్‌లో యంత్రాన్ని మూసిఉంచడంలో తప్పేమిటి? మనఫ్యాక్టరీలన్నీ ఆపైములో మూసివేయబడటంలా? భోజనానికి వెళ్ళేముందు తలదువ్వుకోడానికి పైములేక పోతే భోజనం అయిన తరువాత వచ్చి సాయంకాలము చీకటి పడేదాకా ఆ మెషను దేత తలదువ్విందుకోవచ్చు" అన్నాను నేను.

"భలేవారే! అంతసేపు ఎందుకండీ తలదువ్వుకోడం?" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించాడతను. "ఏమీలేదు చీకటి పడగానే సంస్థలన్నీ మూసివేయబడతాయి గనుక వాటితోపాటు ఈ యంత్రాన్ని కూడా మూసివేయవలసి వస్తుంది. ఆతరువాత దానితో పనే ముంటుంది?" అని మరికొంత వివరించాను.

"అయితే యీస్లాట్ మిషన్ రోజుకి ఆరుగంటలు కూడా పనిచేయనక్కర లేదంటారు కొంచెం నిరుత్సాహముతో ప్రశ్నించాడు.

"అంతేకాదు రేపు సెలవు అయితే యీరోజున దాన్ని ఒక గంటముందే మూసివేయవలసి వుంటుంది కూడ" అన్నాను.

"ముందుగానే మూసెయ్యాలా? ఆ యంత్రరూప కల్పనవేత్త చాలా విచారపడ్డాడు. అతన్నిచూస్తే నాకూ చాలా విచారం కలిగింది.

కొంతసేపైన తరువాత నేనే ఇలా అన్నాను. అసలు మనం భోజన విశ్రాంతి సమయానికిముందు యీ యంత్రాన్ని స్విచ్ ఆన్ చేసివుంచక పోతేనేం? భోజనాలు అయిన తరువాత తనే పనిచేద్దాం"

"భోజనాలు అయిన తరువాత ఎవరితల వారే దువ్వుకోవచ్చు. ఈ యంత్రం ఎందుకు?" ఒక క్షణం ఆలోచించి అన్నాడతను.

"భోజనానికి ముందుకూడా ఎవరి తలవారే దువ్వుకోవచ్చుగా! అన్నాను నేను.

"ఇప్పుడుమీఉద్దేశం ఏమిటో నాకు అర్థమైంది. అసలు మనకి తలదువ్వే ప్లాట్ మెషిన్ ఎందుకు? పూర్తిగా అవసరం. మీఅభిప్రాయం సరియైనదేనని నాకు నమ్మకం కుదిరింది" అన్నాడా యంత్ర రూపకల్పనవేత్త.

— ఎం. ఖజరోవ్

సెలవుచీటీ

మా పిల్లవాడు దాదాపు నెల రోజులనుంచి బడికి పోతున్నాడు. అక్కడ వాడిగ్రహణ శక్తికి మించిన పాఠాలుచెప్పి వాడిమెదడుకు ఎక్కువ శ్రమ కలిగిస్తున్నారని గ్రహించి నేను అప్పుడప్పుడు వాడి మెదడుకు కొంతవిశ్రాంతి వుంటే మంచిదని అనుకున్నాను. ఉపాధ్యాయులు నాతో ఏకీభవించక పోవడము వల్ల నేనే బాధ్యతవహించి ఆపనిచేయాలని నిశ్చయించుకున్నాను. మొదటి చర్య తీసుకున్నాను.

మా కుర్రాడిని పిలిచి యిలా అన్నాను. "వోవా" ఇవ్వాళ నువ్వు బడికివెళ్ళవద్దు

వోవా ఆశ్చర్యపడ్డాడు తండ్రి తన మంచిని గురించి ఆలోచిస్తున్నాడని ఆ పిల్లవాడు అర్థంచేసుకోలేకపోయాడు. నామాటలు వాడికి ఆనందాన్ని కలిగించినట్టుగా కూడా అనిపించింది. వాడికి బాధ కలిగింది. కాని వాడు దానిని పైకి కనిపించనివ్వలేదు. 8 ఏండ్ల పిల్లవాడు తనకు ఏదిమంచో, ఏది చెడో తెలుసులో గలడని మీరు అనుకోకూడదు.

"ఇవ్వాళ నీకు శాస్త్ర మంచిగాలి దొరుకుతుంది. నేనుకూడా ఇవ్వాళ ఖాళీగానే వుంటాను కనుక మనిద్దరం చేపలుపట్టడానికి వెడదాం" అన్నాను.

సంతోషంతో వాడు ఎగిరి గంతు వేశాడు. ఇంతలోనే వాడికేదో భయం వేసింది. గంతు లేయడము మానేసి ఇలాఅనాడు.

"మరి, రేపు మా టీచరుకి ఏమని చెప్పను?"

"దాన్నిగురించి నువ్వేంభయపడకు. నేను మీ టీచరుకి సెలవు చీటి వ్రాసి పంపిస్తాను".

"ఏమని వ్రాస్తారు?"

"నీగొంతు నొప్పిగా వుందని వ్రాస్తాను"

వెంటనే వోవా గుటక మింగి చూశాడు. వాడికి గొంతు నొప్పిగా వున్నట్టేమీ కనబడలేదు.

"నీకు గొంతునొప్పిలేదు. వుందని అనుకోవాలి అంతే!" అని వివరించాను-

వోవా మళ్ళీ ఒక గుటక మింగి చూశాడు. వాడికి గొంతు కొంచెం నొప్పిగా వున్నట్టే అనిపించింది.

"సరే. నిద్దరంతా చేపలు పట్టడానికి వెడదాము" అన్నాను. గొంతు నొప్పిగా వున్నప్పుడు బయటగాలిలో తిరగకూడదన్నాడువాడు.

"చచ్చాముర దేవుడా!" నాకు కోపంవస్తోంది. నీకు నిజంగా గొంతు నొప్పిలేదు- వుందని అనుకోవాలి. అంతేగాక బయట చల్లగా లేదు. వేడిగానే వుంది- కానేవు మంచిగాలి పీల్చి వస్తే నీమానసికశక్తులు బలపడతాయి. అందువల్ల ఇవ్వాళ నీకు గంటపట్టే పనిని రేపు పావుగంటలోనే చేయగల్గుతావు.

ఇద్దరంకలిసి చేపలు పట్టడానికి వెళ్ళాము.

మర్నాడు ఉదయాన్నే వాళ్ళటీచరుకు ఒక సెలవుచీటి వ్రాసి వోవా చేతికిచ్చాను.

"గొంతు నొప్పిగా వున్నందువల్ల, వోవా జబాబాష్కిన్ నిన్న స్కూలుకు రాలేకపోయాడు" అని వ్రాసి వాసంతకం చేసి యిచ్చాను.

ఆరోజుసాయంత్రం వోవాస్కూలు నుంచి ఇంటికి వచ్చినప్పుడు చాలా ఉత్సాహంగా వున్నాడు. మార్పువళ్ళ లేదీలేకుండా నేనిచ్చిన జాబు అంగీకరించ బడింది. అంతేగాక, ఆ రోజు వాడు గీసినబొమ్మకు "ఎక్సలెంట్" అనే రిమార్కు వచ్చింది. అందుకు వాడెంతో ఆనందం పొందాడు.

"చూశావా! నిన్న నీ మెదడుకు విశ్రాంతి లభించినందువల్లనే యిలా జరిగింది. నిన్న నువ్వు వీల్చిన మంచిగాలి నీలో మరింత చురుకుదనం కలిగించింది" అన్నాను.

మూడురోజుల తరువాత. వోవా తనకు బడిలో పాఠాలు యెక్కువ అవడము మూలముగా శ్రమగా వుందని, ఆ రోజు బడిమాని వేయడానికి అనుమతి యివ్వవలసిందని నన్నుకోరాడు.

మర్నాడు వాళ్ళ టీచరుకు మళ్ళీ ఒకసెలవు చీటి వ్రాశాను "కడుపు నొప్పి మూలముగా మా కుర్రవాడు వోవా జబాబాష్కిన్ నిన్న స్కూలుకు రాలేకపోయాడు" అని వ్రాసి వాసంతకం చేసి యిచ్చాను.

మరోక మూడురోజుల తర్వాత వోవా మళ్ళీ వాదగ్గిరకు వచ్చి తనకు

(మిగతా 4 వ పేజీలో)

మన నాయకులు - 3:

శ్రీ దావోదరం సంజీవయ్య

(శ్రీ దివాకరుని వెంకట సుబ్బారావు)

'పంటలు పండిస్తారుగాని తినటానికి అన్నముండదు, ఇండ్లు కడుతారుగాని ఉండటానికి ఇల్లుండదు. బావులు త్రవ్వుతారుగాని త్రాగటానికి నీరుండదు' అని ఇటీవల శ్రీ సంజీవయ్యగారు ఒక సభలో ప్రసంగించినట్లు పత్రికలు తెలిపి యున్నవి. పూర్వము హరిజనుల యథార్థస్థితిఅట్లుండెనన్నట యథార్థము ఆఖరుటుంబములో 1919 సంవత్సరం ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయము 9 గంటల 89 నిమిషములకు కర్నూలువద్ద ఒక పల్లెలో జననం! (విధి జనన తేదీ వగైరా వివరములు ప్రభుత్వ జనన రిజిష్టరునందు కన్పించనందున, శాస్త్ర రీతాం శోధించి నిర్ణయించడమైనది) జనన మొదిన ప్రథమ వారంరోజులలో తండ్రిమరణం. ఇట్టి జనం అవళకునమని భావించిన తల్లి నిర్లక్ష్యం మొదలుగాగల హేతువులు కడుదీన స్థితికి దారితీయగా జగజ్జనని అనుగ్రహమొంది. అల్లారుముద్దుగా పెంచబడిన అదృష్ట దేవత చిన్నబిడ్డడైవాడు. అనాథ ఈబాలుడు పెద్దవాడై అనేక గౌరవ పదవుల నొందు అదృష్టవంతుడని చెప్పగలిగినవారు లేకపోగా ఈబాలుని జనన వివరములు గుర్తించినవారు కూడలేరు. ఒకవేళ ఎవరైనా ఆమాట అనిఉంటే హేళనకు పాత్రులయ్యేవారనుట నిస్సందేహముగాదా! అట్టిస్థితిలో జనన మ్మొందిన బాలుడు పెద్దవాడై, విద్యాధికుడై, 88 సంవత్సరముల ప్రాయమునుండి ఈనాటివరకు దినదినాభివృద్ధి నొందుతూ అమాత్యపదవినలంకరించుచున్నాడు ఈజాతకుని అదృష్టము అంగుళిలెరిగినందున వివరములు వ్రాయనక్కరలేదు, ఈస్థితింత ఆశ్చర్యము గానున్నదో, ఈతని జాతక చక్రము చూచినవారలకు మరింత ఆశ్చర్యముగానుండుటచే ఈ మహాయోగములు ఎట్లు ప్రాప్తించినవనుహంళము ఒక సమస్య ఇట్టి సమస్యల తీర్చుటకై పరాశర మహర్షి పోడశవర్గులక్రమము చెప్పియున్నారు. అట్లు విచారించక రాగి, నవాంశ చక్రములనాధారము జేసికొని ఫలభాగమునకు సంబంధించు వారు యథార్థ స్థితి తెరుగజాలరను ఋషివచనము యథార్థమని ఇందు నిరూపింపబడును. ఈ జాతకముదలి విశేష లక్షణముల పాఠకులెరుగగలం కువముగా తెల్పుచున్నాను.

జననకాల గ్రహ సంపత్తి: లగ్న చంద్రులు బుధ నక్షత్ర మందు; రవి, బుధులు కుజ నక్షత్రమందు; కుజ, శుక్రులు గురు నక్షత్రమందు; గురువు, రాహువునక్షత్రమందు; శని కేతు నక్షత్రమందు; కేతువు. అదృష్టస్థానము చంద్ర నక్షత్రమందున్నవి. అదృష్ట స్థానము, ఆరూఢలగ్నము కారకాంశకు ధన భావమందున్నవి. అదృష్టస్థానమునకు భాగ్యారూఢము భాగ్యభావమందు, అదృష్ట స్థానాధిపతి పంచమ మందుండుటచే, అదృష్టస్థాన, తదధిప భాగ్యారూఢములు పరస్పర కోణ స్థితినొంది యున్నవి. తృతీయ స్థితిచే రాజయోగ కారకుడగు కేతువు స్వక్షేత్ర వర్తియగు జననకాల పంచమాధిపతి సక్రియుతు డగుటేగాక అదృష్టనక్షత్రాధిపతి నక్షత్రగతుడయి శుక్రక్షేత్రమందు జననకాల లాభాధిపతి దృష్టి నొందివాడు. శుక్రుడు లగ్నాధిపతి నక్షత్ర గతుడయి లగ్న లాభాధిపతుల దృష్టి నొంది వ్యయ భావ స్థితిచే రాజయోగ కారకుడయి వాడు. "క్షమాపతి పత్తువ్యా భృగు నందనే బలయుతే లాభేధవోరిస్థగే" యని శాస్త్ర ప్రమాణము, శుక్రుడు అష్టమాధిపతియై, షష్ఠాధిపతి సంబంధ మొంది (రాశినందు) వ్యయగతుడయి, షష్టస్థితినొందిన వ్యయాధిపతి దృష్టి నొందుట విపరీత రాజయోగ హేతువని శాస్త్రము దెల్పుచున్నది. రవి ధన భాగ్యాధిపతి నక్షత్ర గతుడయి, లగ్నాధిపతి నక్షత్రమందున్న శుక్ర సంబంధ మొంది, భాగ్యస్థాన గతుడగు రాహువునక్షత్ర మందున్న లగ్నాధిపతి యొక్కయు, తన స్థితస్థానాధిపతియై రాజయోగ కారకుడగు కేతు నక్షత్ర గతుడగు శని యొక్క యు దృష్టి నొందినందున, లగ్న, ధన, భాగ్యాధిపతులకు విపరీత రాజయోగ కారక గ్రహసంబంధము ప్రాప్తించినది. ఇది స్థూలభావ విచారణ.

జననకాల లగ్న, చంద్ర, అదృష్ట స్థాన, ఆరూఢ లగ్నముల కధిపతియగు బుధుడు ఆత్మకారకుడయి వాఙ్మస్థానమందు ధనభాగ్యాధిపతుల నక్షత్ర గతుడగుట విశేషము. పంచమ భావమందు తదధిపతి చంద్రుడు స్వక్షేత్ర వర్తియై లగ్ననక్షత్ర నాథుని నక్షత్ర మందుండుటే గాక, చంద్ర లగ్నాత్తు అధియోగ కారకుడగు బుధునకు సప్తమ కేంద్రవర్తియై పరిశీలనచే పంచమ భాగ్య భావముల విశిష్టత గమనింపనగును. పూర్వపుణ్య స్థానములు విశిష్టతచే ఈ జాతకుడు అదృష్ట వంతుడయినవాడని చెప్పనగును.

లగ్నము		కేతు	గురు
రవి కుజ శుక్ర	రాశి		చంద్ర
బుధ			శని
	రాహు		

లాభచక్రమందు రవి బుధులు వాధభావ గతులు.

జననకాల బుధమహర్దశాశేషం 10 సంవత్సరముల, 8 మాసముల 20 రోజులు.

ఈజాతకునకు ప్రాప్తించిన విశేష యోగములు:

1 అనఫాయోగము, 2 చంద్రాధి యోగము, 3 వేసియోగము. 4 బుధాదిత్య యోగము, 5 హరిహర బ్రహ్మ యోగము, 6 చంద్రదిశా యోగము, 7 మరుత్తు యోగము, 8 విమల యోగము, 9 విపరీతరాజ యోగము. ఇందు కొన్ని యోగములు అసంపూర్ణములైనమా వాని బలాబల సంపత్తికి తగునంత ఫలము లీయగలవు. ఉభయ కేంద్రాధిపతియగు గురువు లగ్న రాజ్యాధిపతి గోచరార్థ కేంద్రగతుడై ఉచ్చోన్ముఖుడగుట, లాభమందు పాప గ్రహములు చతుర్థ కేంద్రమందు శుక్రుడు సామాన్య రాజయోగ కారకులని మహాదేవుని అభిప్రాయము. అష్టమ భాగ్యాధిపతులగు కుజ శుక్రుల యతి శుభము. పరాశరాసారము త్రికోణాంశ, చతుర్వింశాంశ, అక్షవేదాంగ శుభాశుభ ఫలనిర్ణయమునకు విచారింపవలెను, దశాంశ ననుసరించి రాజ్య భావ విచారము చేయవలెను. ఈ జాతకుని దశాంశచక్రమున చతుర్థ కేంద్రమందు శుక్రుడు నీచభంగ మొందుట, పంచమమందు గురు చంద్రుల యతి, భాగ్యమందు రవి, లాభమందు బుధునిస్థితి ప్రాప్తించినవి. గాన శుక్ర, రవి, చంద్రుల శుభస్థితి విశేషము. చతుర్థాంశదాంశ చక్రమందు పంచమ మందు వర్గోత్తమ గురుడు అగ్నిగతుడగు బుధుని లాభగతులగు చంద్ర కుజులను వీక్షించు చున్నాడు. వ్యయమందు శుక్రుడున్నాడు. అక్షవేదాంశయందు ధనభావమందు భాగ్యాధిపతియగు చంద్రుడు, పంచమమందు కుజ, బుధ, శుక్రులు, రాజ్యమందు గురువు, లగ్నమందు శని యున్నారు. ఇందు గురు చంద్రులస్థితి, శుక్రుని ఉచ్చ. బుధుని నీచ భంగము, లగ్నగత శనిస్థితి విశేష ఫలప్రదములు. షష్ట్యంశయందు లగ్నము. రవి, చంద్రుడు, బుధుడు, శని, రాహువు, కేతువు శుభాంశల నొందియున్నారు. ఇవిగాక అనేక సూక్ష్మభావముల షోడశాంశల విచారణచే గ్రహించనగును.

ఈ జాతకునకు ప్రస్తుతము చంద్ర మహర్దశ. గుర్వంతరము జరుగుచున్నది. దశానాథుడగు చంద్రుని విశిష్టతపైన తెలిపియున్నాను. ఈగ్రహ మహర్దశ జూన్ 1972 వరకు యుండును. గాన ఈ దశాంతము వరకు ప్రస్తుతమనుభవించుచున్న యుగమునందు మార్పులేదని చెప్పవలెను. కుజ మహర్దశాప్రారంభమందు ఈ జాతకునకు రాజయోగమందు మార్పు ప్రాప్తించినచో రాజలక్షణ యోగము ప్రాప్తించుట విశదము. అనగా ఈ మార్పు చంద్ర దశ రవి భుక్తియందు ప్రాప్తించునా యను హంళమును తత్కాల గోచారస్థితిననుసరించి కాలనిర్ణయము చేయవలెను. కుజ మహార్దశాంతమున ప్రాప్తింపనున్నమార్పును, ఈ జాతకమందలి ఇతర ముఖ్యాంశములను ప్రమాణ శ్లోకముల ఆధారమున రాబోవు వ్యాసములలో వివరింపగలను.

(వచ్చేవారం-శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి జాతకం

ఉదరాంతకి చంటిపిల్లల సమస్త

అనాసలు, వివర్ అండ్ స్లీనువ్యాధులు మరియు అరోగ్యవంతులుగాచేయును

అమృతసంజీవినిమాత్రలు

గర్భిణీస్త్రీలకు కలుగు సమస్త వ్యాధులనుబోటిపిల్లకి గర్భస్థశిశువునకు బలముకలిగించుసుఖ ప్రసవముకలుగజేయును, 3 మాసముదలు ప్రసవించువరకుప్రతిగర్భిణీస్త్రీ సేవించతగినది

పాన్పాడ గ్రామాల కృష్ణమూర్తి మేనేజింగ్ ట్రస్టీయుడు

శ్రీభుజంగరాయవైద్యశాల

తాళ్ళరేవు (పోస్టు) తూర్పుగోదావరిజిల్లా

మీ దంతములు తెల్లగాను మరియు చిగుళ్ళు ఆరోగ్యవంతముగాను వుండుటకు

బైద్యనాథ్

ఎరుపురంగు పండ్లపొడినే వాడండి

బైద్యనాథ్ ఆయుర్వేద్ భవన్ ప్రైవేట్ లి. హరిద్వార్

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రేడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*

పైన్ వివరాలు

మొట్ట మొదట రిట్రేడ్ చేసినది	36,987 మైళ్ళు
రెండవ రిట్రేడ్ టివియస్ రిట్రేడ్	42,078 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రేడ్	18,221 మైళ్ళు కంటే
	18,000 మైళ్ళకంటా వస్తుంది.

ఇది కొందరు రిట్రేడ్ చేయబడ్డది. తరువాత మళ్ళా రిట్రేడ్ చేయవచ్చు. టివియస్ రిట్రేడింగ్‌లో అసాధారణ అపూర్వమైన మన్నిక సామాన్యం. గ్యారంటీగా, గ్రద్దగా, జాగరూకతతో రిట్రేడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది!

1. పైర్లను శుభ్రపరచి, గాజు ముక్కలు, మేకులు, రాళ్ళు మొదలగు హానికర పదార్థాలను తొలగించి, రోపరి పెట్టబడిన రాళ్ళను జాగ్రత్తగా రిపేరుచేసి, పేలరహం రిట్రెడింగుకి సిద్ధం చేస్తాము. 2. అవసరమైనచోట కొత్త స్టైలను బట్టి రేపింగును త్వరపడుతుంటాము. 3. రిట్రెడింగుకు ఉపయోగించే మిక్కిలి దక్షతగల మెరీదాన్ రబ్బరులోని జిగురును కాపాడడానికి, ఎయిర్ కండిషన్డ్ గదులలో భద్రపరచి ఉంచిన రబ్బరు ఆధారిత టివియస్ రిట్రెడ్ టైరు మొత్తముపైన చాలా మైళ్ళు వస్తుంది. మీరు చెప్పినట్లే ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గిట్టుబడి.

టివియస్ — ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

(టివియస్ సంస్థ)

ఫ్యాక్టరీలు: మధురై-మద్రాసు-కోయంబత్తూరు

బెంగళూరు-తిరువళ్ళూరు-కరీంద్రనాథం

మూడుడిపో: ఇది ప్రత్యేకం చిరునామాలో ఉన్న పెద్ద టివియస్. కంపెనీలు మా మద్రాసు లాంటివే చూడవలెను.

JWT/TVS/56 [illegible]

కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపడానికి పాకిస్తాన్-చైనాల లాలూచీ

అమెరికన్ పత్రికల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెం 4

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య ఇటీవల వచ్చిన సంఘర్షణనుగురించి ప్రపంచంలో అన్ని దేశాలలోనూ పత్రికలలోనూ, రేడియోలోనూ అనేక వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఈ సంఘర్షణకు సంబంధించిన వివిధ అంశాలపై విదేశీ విలేఖరులు చాలా ఎక్కువ వ్రాయడము జరిగింది. వారు కొన్ని సందర్భాలలో ఈ సంఘర్షణకు గలకారణాలను గురించి నిశితంగా పరిశీలన జరిపారు. వారు మరికొన్ని సందర్భాలలో తాము సేకరించిన సమాచారాన్నిబట్టి ఈ సంఘర్షణ శాలూకు దుష్ఫలితాలు ఎలా ఉంటాయో వివరించారు. విదేశీ పత్రికలన్నీ మనకు వ్యతిరేకంగా వ్రాశాయనీ, పాకిస్తాన్‌ను నిర్దోషిగా చిత్రించాయనీ మనలో చాలా మందికి ఒక అపోహ ఉన్నది. భారత-పాకిస్తాన్ దేశాలమధ్య సంఘర్షణనుగురించి అమెరికా పత్రికలు ఏమివ్రాశాయో పరిశీలిస్తే ఈ అపోహ తొలగిపోతుంది.

అమెరికానుంచి వెలువడే సాటర్‌డే రెవ్యూపత్రిక 1965 అక్టోబరు 30వ తేదీనాటి సంచికలో శ్రీ విలియం డి. పేటర్‌సన్ "భారతీయ దృక్పథం" అనే శీర్షికక్రింద వ్రాసిన వ్యాసంలో పాకిస్తాన్-చైనాతో లాలూచియై కాశ్మీరుపై దురాక్రమణ జరిపిందనీ, మొత్తం ఆగ్నేయ ఆసియాలో చైనాకు సమఉజ్జీగాఉన్న బ్రహ్మాండమైన ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని నిలియితే నాశనం చెయ్యడానికి అది నిలుపకపోతే కనీసం పరాజయం పాలుచేసి అవమానపరచాలని పాకిస్తాను ఎత్తు వేసిందనీ నిశితంగా విమర్శించారు. ఈ దుష్టపన్నాగాన్ని అన్నంటికీ రావల్పిండిలో జరిగిన పాక్-చైనా ప్రతినిధుల సమావేశములో చైనా మద్దతు లభించిందనూ కూడా ఆయన తమ వ్యాసంలో వివరించారు.

"ఈవినింగ్ ట్రిబ్యూన్" అనే మరో పత్రిక 1965 10 వ తేదీనాటి సంచికలో ఎడ్వార్డువైలాన్, ఒక వ్యాసం రాస్తూ, పాకిస్తానులో అధికారులు విదేశీ యాత్రికులలు తరచు సోదాచేసి విసిగిస్తున్నారనీ, వారు పోలీసు స్టేషన్లలో ఎక్కువ కాలం గడపవలసి వస్తున్నదనీ, పాకిస్తానులో నానాటికీ పెరిగిపోతున్న నిస్పృహ, నిరాశలే ఇందుకు కారణమనీ అన్నారు.

—....

టంక్ రైలుమార్గాల అభివృద్ధి

రైళ్ళు ఎక్కువ వేగంగా నడపటానికి వీలుగా

న్యూఢిల్లీ, డిసెం 4

ట్రంక్ రైలుమార్గాలు అన్నింటిలోనూ ముఖ్యమైన రైళ్ళు గంటకు 65 మైళ్ళ వేగంలో నడపడానికి వీలుగా రైలుమార్గాలను శీఘ్రంగా అభివృద్ధి పరుస్తారు మండల రైల్వే విభాగాలన్నీ ఈ కృషి శీఘ్రంగా పూరి చెయ్యవలసి ఉన్నది. ఈ మా లలో రైళ్ళను గంటకు 75 మైళ్ళు లేదా 120 కిలోమీటర్ల వేగములో నడపాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. దేశంలో వివిధప్రాంతాలలో రైలుమార్గాల నిర్వహణకు అత్యంత ఉత్తమంగా ఉపకరించే యంత్రాల తయారీ విషయంలో పూర్వానుభవం ప్రాతిపదికపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. నిన్న ఇక్కడ పరిసమాప్తమైన మండల రైల్వేలు, ఉత్పత్తి కేంద్రాల జనరల్ మేనేజర్ల సమావేశంలో సభ్యులు రైలుఇంజనులు, వ్రియాణికుల రైలుపెట్టెలు, గూడ్సుపెట్టెలు పూర్వం కంటె ఇంకా ఎక్కువ జాగ్రత్తగా నిర్వహించడానికీ, రైళ్ళు ఇంకా ఎక్కువ వేగంగా నడపడానికి వీలుగా రైలుమార్గాల అభివృద్ధి పరచడానికీ గట్టి కృషి జరగాలని అభిప్రాయపడారు.

స్పిరిట్ పేరుతో సారాయి దొంగ వ్యాపారం

హైదరాబాదు, డిసెం 4

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిసెంబర్డు స్పిరిట్ పేరుతో సారాయి సరఫరా అమ్మకం సాగుతున్న రహస్యం నేడు శాసనసభలో బహిర్గతమైనది. శ్రీ పి. వి. రమణ (కమ్యూ) ప్రవేశపెట్టిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి ఎక్సైజ్‌మంత్రి శ్రీ యం, ఆర్. అప్పారావు సమాధానమిస్తూ అధికారులు కన్నుగప్పి సారాయిని దొంగ రవాణా, రహస్య అమ్మకం చేస్తున్న వివరాలను చెప్పారు.

అనకాపల్లికి అయలదేశి వెడుతున్న ఒకలారీని ఇటీవల హైదరాబాద్‌లో పోలీసులుఆపి తనఖీచేశారు. ఆలారీలో ఒకఖాళీ బ్యారల్‌తోపాటు 47 బ్యారలులువున్నాయి. అందులో స్పిరిట్ వుందని తెలుసుకున్నాక అనుమానంతో ఆ స్పిరిట్‌ని పరీక్షకు పంపిన తర్వాత అది మొత్తం సారాయి అని తేలింది. ఈసారాయి పీపాలను గుంటూరులోని మెహర్ అండ్ కంపెనీకి అమ్మారని తేలింది. వాటిని ఆకంపెనీ తిరిగి మళ్ళీ హైదరాబాద్‌లో మరో వ్యాపారస్థునికి అమ్ముతుందని దర్యాప్తువల్ల తేలింది. ఈవ్యవహారంమధ్యవున్న ఎక్సైజ్‌అధికారిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. హైదరాబాదులోని దుకాణానికి జరిమానా విధించారు. గుంటూరులోని మెహర్ అండ్ కంపెనీకి ఇకముందు స్పిరిట్ వ్యాపారానికి లైసెన్సు మంజూరు చేయవద్దని గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

వారఫలాలు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

5-12-1965 ఆదివారము నుంచి 11-12-1965 శనివారము వరకు

గ్రహగతి: వృషభములో రాహువు-మిథునములో గురుడు-వృశ్చికములో రవి బుధ, కేతువులు- ధనుస్సులో శుక్రుడు - మకరములో శని-మేష, వృషభ, మిథున, కర్కాటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, అవమానము, హాని, విడువని వ్యయము, అనారోగ్యము, ఆపద సంప్రాప్తమౌతవి. 9, 10, 11 తేదీలు మంచివి, అశ్విని- జయవిజయ మూలధనలాభము రిజంధుదర్శనము సుఖభోజనము, 10 బంధు దర్శనము ధనలాభము 11 ఇష్టమిత్రగోష్ఠి కేళీ విలాసము. భరణి- రాజకీయవ్యవహార జయము, 7 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ, 11 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము, కృత్తిక- రాజకీయ వ్యవహార జయము. 7 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట, 11 బంధుదర్శనము మతిమరుపు.

వృషభం

కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి మృగశిర 1,2 పాదములు

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని అనారోగ్యము, వంచనము, వైరము, ముప్పిరిగొన్న భీతి సంప్రాప్తమవుతవి. 11వ తేదీ మంచిది, రోహిణి- యత్నీకృత కార్యసాధనము, 8ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. మృగశిర-స్వాధికారాభివృద్ధి. 8 బంధు దర్శనము భోజనమువల్ల నీరసము.

మిథునం

మృగశిర 3,4పాదములు ఆర్ద్ర,పునర్వసు 1,2,3 పాదములు

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము, అభరణ ప్రాప్తి యుండగలదు. శత్రువులు నశించిపోతారు, కాని కలహము, కాని కలహము, అవమానము, హాని, విడువని వ్యయము, అనారోగ్యము, ఆపద సంప్రాప్తమౌతవి, 9, 10, 11 తేదీలు మంచివి, అశ్విని- జయవిజయ మూలధనలాభము రిజంధుదర్శనము సుఖభోజనము, 10 బంధు దర్శనము ధనలాభము 11 ఇష్టమిత్రగోష్ఠి కేళీ విలాసము. భరణి- రాజకీయవ్యవహార జయము, 7 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ, 11 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము, కృత్తిక- రాజకీయ వ్యవహార జయము. 7 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట, 11 బంధుదర్శనము మతిమరుపు.

కర్కాటకం

పునర్వసు 4వపాదము,పుష్యమి,ఆశ్లేష

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. లాభము ఇనుమడించియుంటుంది. కాని ఇనుమడించిన క్లేశము, చిత్తచాంచల్యము, దరిద్రదశ, ఇనుమడించిన దుఃఖము సంప్రాప్తమవుతవి. 5, 6, తేదీలు మంచివి. పుష్యమి-కించిద్ధన లాభము. 6బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన. 10 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ ఆశ్లేష-రాజకీయ వ్యవహారభీతి 8ఇష్టమిత్రగోష్ఠి అనంతవ్యయాపేక్ష 10ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు.

సింహం

మఘ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఈవారము వ్యాకుల తత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని క్లేశము, వైకల్యము, దండుగలు, లోకులచూపులో చులకన అగుట. హాని, విరోధము సంప్రాప్తమవుతవి. 7, 8, 9తేదీలు మంచివి. మఘ-రాజకీయ వ్యవహారాటంకము, 6బంధు దర్శనము రాజజన సల్లాపము. 10 బంధుదర్శనము శుభవార్తలనువినుట. 11ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి. పుబ్బ-మిత్రజన సహకార్యానుకూల్యము 7 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 11బంధుదర్శనము మానసోల్లాసము ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ, ఉత్తర-యత్నకార్యదీక్ష, 7బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన. 11 బంధుదర్శనము అన్యస్థల నివాసము.

కన్య

ఉత్తర 2 3, 4 పాదములు హస్త, చిత్త 1, 2 పాదములు

ఈ వారముతో వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సుఖము త్రిగుణీకృతముగా ఉంటుంది. కాని విడువని వ్యయము, సంతాపము, శత్రుభీతి, ధననాశము సంప్రాప్తమౌతవి. 9, 10, 11తేదీలు మంచివి. హస్త-వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభము. 8 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము, చిత్త-సంగీత సాహిత్య సరసనల్లాపములయందుఆసక్తి. 8బంధు దర్శనము చంచల మనస్సు.

తుల

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారములాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది శుభప్రదకాలము. ఇనుమడించియుంటుంది. సంతాప శేయస్సు ఒకగూడుతుంది. కాని పొరపాటు భీతి, పీడసంప్రాప్తమవుతవి. 5, 6, 11 తేదీలుమంచివి. స్వాతి- ప్రయత్నముతో కార్యసాధనము. 9 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. విశాఖ-ఆకస్మికధనవ్యయము, 5 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 9 బంధుదర్శనము దేవకార్యత్వ.

వృశ్చికం

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని అనారోగ్యము, విడువని వ్యయము, స్థానచలనము, నిర్బంధ పరిస్థితి, హాని, త్రిగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 10, 11 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. అనూరాధ- విచిత్రవస్తులాభము. 5 బంధు దర్శనముధన విషయమై ప్రయత్నము 11 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము శ్రేష్ఠయత్నీకృత కార్యాలస్యము, 6 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము, 10 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

రష్యన్ చిన్నకథలు

(3 వ పేజీ తరువాయి)

మరోసెలవు చీటీవ్రాసి ఇమ్మని కోరాడు. నాకు ఏమిచేయడానికీ తోచలేదు. యిప్పుడేమి కారణం చెప్పాలి? వెంటనే ఒక ఆలోచన వచ్చింది. పుస్తకాల దుకాణానికివెళ్ళి, నర్సుల పాత్ర గ్రంథాన్ని ఒకదానిని కొనితెచ్చాను.

పేజీలు తిరగవేస్తుంటే "కడుపు నొప్పి" అనేమాట చాలా అస్పష్టమైనదనీ, సెలవుచీటీలు వ్రాయడానికి కడుపు అనేక అవకాశాలను కలుగజేస్తుందని తెలుసుకున్నాను.

అందుచేత మా పోవాకోసం వ్రాసిన మూడవ సెలవుచీటీలో మరింత వివరముగా వ్రాశాను. "తీర్థకోశములో ఎపిగాస్ట్రియల్ నొప్పిరావడము వల్ల నిన్న వోవా బడికి పోలేకపోయాడు".

నాల్గవ సెలవు చీటీలో కడుపులో ఎడమవైపున నొప్పివచ్చిందని వ్రాశ చెప్పాను.

అయిదవ సెలవు చీటీలో ఆ నొప్పి కుడివైపునకు మారింది.

ఆరు, ఏడవ సెలవు చీటీలో ఆ నొప్పి ఒకసారి ఎడమ వైపున, మరోసారి కుడివైపున వచ్చినట్లు మార్చి వ్రాశాను.

ఆ తరువాత రాసిన సెలవు చీటీలలో గొంతునొప్పి, కడుపునొప్పి,తల నొప్పిలాంటి నొప్పులని రాయకుండా స్కూలుమీద విద్యాదులు చేయాలని నిశ్చయించుకున్నాను.

కాని, మొత్తం యీ వ్యవహారమంతా అసహ్యంగా తయారయింది. వోవాకు స్కూలులో "బాగాలేదు" "అసంతృప్తికరం" అనే రిమార్కులు రావడం మొదలుపెట్టాయి. నేనురాసి యిచ్చే సెలవుచీటీలమూలముగా మా వారి మెదడుకు విశ్రాంతి ఎక్కువయిపోయి చురుకుదనమే లేకుండా పోయింది. వోవా ఇప్పుడు చాలా మందకొడి పిల్లవాడుగా తయారయాడు. నాకు భయం వేసింది.

తొందరగా ఏదో ఒక చర్య తీసుకోవలసిన సమయం వచ్చిందని గ్రహించాను. నా బుర్ర తిరిగిపోయింది. ఏమి చేయలా అని రెండురోజులు బుర్ర బద్దలు కొట్టుకున్నాను. మూడో రోజున వోవా స్కూలునుంచి ఏడుస్తూ ఇంటికి వచ్చాడు. కారణం ఏమిటని అడిగాను. వాడి తరగతిలో విద్యార్థులంతా వినోదయాత్రకు వెడుతున్నారని, అందులో తనపేరు తొలగించబడిందని వాడు చెప్పాడు. మావాడి పేరు ఎందుకు తొలగించారని? అలా చేయడానికి వారికేమి హక్కుంది? నేను వెంటనే వాడి స్కూలుకు వెళ్ళాను.

స్కూలులో నన్ను చాలా మర్యాదగా ఆహ్వానించారు. ఎంతో సానుభూతి కనబరచారు. నాపై ఏవిధమైన నిందలూ మోపలేదు. వోవా ఆరోగ్యము మంచిదికాదనీ, రక రకాల వ్యాధులతో బాధపడుతూవున్నాడు గనుక వాడిని ఇలాంటి యాత్రకు పంపి బాధపెట్టకూడదని టీచరు వివరించింది. ఇంకోమాటకూడా చెప్పింది. అందుకు ఎక్కువ బాధపడవద్దని ఉపన్యాసంతో ప్రారంభించి,వోవాను యీ సంవత్సరం పైతరగతిలోకి ప్రమోటు చేయడం లేదని, వాడు ఆ తరగతిలోనే మరోసంవత్సరం చదవాలని చెప్పింది.

"ఇది చాలా అన్యాయం. వాడి ఆరోగ్యంలో ఏ లోపమూ లేదు" అని అన్నాను,

"వాడి ఆరోగ్యంలో లోపము లేదా?" అని ఆశ్చర్యంతో ప్రశ్నించింది ఆ టీచరు. నేను రాసిన సెలవు చీటీలన్నిటినీ తీసి నాముందుపెట్టింది నేను చాలా సిగుపడ్డాను. నేను చేసిన పొరపాటును అమెముందు అంగీకరించాను. అన్ని సన్నివేశాలలోనూ మంచి మార్కులు తెచ్చుకునే పరకుమీద వోవాను వినోదయాత్రకు తీసుకు వెళ్ళేటట్లు టీచరువద్ద వాగ్దానం పుచ్చుకున్నాను.

ఇంటికివచ్చి వోవాతో యిలా చెప్పాను. "ఇదిగో! రేపటినుంచి నీవు రోజంతా ఇంటివద్ద హోమ్ వర్కు చేయాలి. ఎక్కడికీ కదలకూడదు. తెల్సిందా? రోజంతా హోమ్ వర్కు చేయాలి"

"మరైతే స్కూలుకు వెళ్ళనక్కర లేదా?" అని ప్రశ్నించాడు వాడు.

"దాన్నిగురించి నువ్వేమీ ఆందోళన పడకు. సెలవుచీటీ రాసి పంపుతాను" అని జవాబు చెప్పాను.

—ఎం. రస్కతోవ్

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. అదృష్టము కలని వస్తుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యముతోపాటు అనారోగ్యముకూడా ఉంటూ ఉంటుంది. విడువని వ్యయము, క్లేశము, భేదము సంప్రాప్తమవుతవి. 5, 6 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. మూలధన విషయమై ప్రయత్నము, 6బంధు దర్శనము పుణ్యకర్మాచరణ, 10బంధు దర్శనము ధనలాభము. 11 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము, పూర్వాషాఢ-నూతన వ్యాపార ప్రయత్నము 7 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 11 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసౌఖ్యము. ఉత్తరాషాఢ - ఆకస్మిక రాజసన్మానము. 7 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము, 11 బంధు దర్శనము నాట్యదర్శనము.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 2 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 4 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము, సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది, ఆరోగ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని ఇనుమడించిదుఃఖమునివో, సంతాపము సంప్రాప్తమవుతవి. 9, 10, 11 తేదీలు మంచివి. శ్రవణం- మిత్రజన సహాయము- 8 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చిన పనిచెడుట. ధనిష్ఠ- నూతన కార్యనిర్మాణము, 8 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ.

కుంభం

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది- ఐశ్వర్యప్రదమయిన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది- జయము ద్విగుణీకృతముగా వుంటుంది- శత్రువులు నశించిపోతారు. కాని ఆపద, కలహము సంప్రాప్తమవుతవి. 5, 6 11 తేదీలు మంచివి- శతభిషం- మిత్రజన సల్లాపము, 9 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన ప్రశంస, పూర్వాభాద్ర- వంచకులయిన మిత్రులవల్ల మోసము- 5 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము బంధు దర్శనము మృదుమధుర పరార్థభక్షణము.

మీనం

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని దరిద్రదశ, కార్యవిఘ్నములు, ధననష్టము, శోకము, కలహము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 7, 8, 9 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-అత్యబంధు వైషమ్యము. 5 బంధుదర్శనము ధననిష్కర్షి. 10 ఇష్టమిత్రగోష్ఠి కార్యాలోచనము. రేవతి- ప్రాణమిత్ర వైషమ్యము 6 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 10 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృతకార్య సాఫల్యము.

దేశంలోని ఆర్డినెన్సు కర్మాగారాలు ఆధునిక ఆయుధాలను తయారు చేయగలవు

విదేశీ ఆయుధ సహాయం నిలిచిపోయినా ఫర్వాలేదని శ్రీ ఎ.యమ్. ధామస్ హామీ

కలకత్తా, డిసెం 4

విదేశీ సహాయం నిలిచిపోయినా కూడా దేశంలోని ఆర్డినెన్సు కర్మాగారాలను నూతన యంత్రాలతో సమకూర్చి ఆయుధ ఉత్పత్తిని కొనసాగిస్తామని, నూతన ఆయుధ కర్మాగారాల నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని నేడు కేంద్ర రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ ఎ. యమ్. ధామస్ హామీ ఇచ్చారు.

మనకు అమెరికా-బ్రిటన్ దేశాలు ఆయుధ సామగ్రిని, వాటిని తయారు చేసే యంత్రాలను సరఫరా చేయకున్నా దేశంలో ప్రస్తుతం ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో నెలకొల్పబడిన కర్మాగారాలు వాటి ఉత్పత్తిని చేయగలుగుతాయి. భారత్‌కు చైనా దురాక్రమణదాడి జరిగినప్పుడు కూడా అమెరికా-బ్రిటన్‌లు ఆయుధ సహాయం చేయకపోవడం ఆశ్చర్యకరంగావుందని ఆయన నేడు ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఇప్పటివరకు మనఆర్డినెన్స్ ఫాక్టరీలు సాధించిన అభివృద్ధిని సమీక్షిస్తూ ఈ కర్మాగారాల భవిష్యత్ కార్యక్రమాలను కూడా శ్రీ ధామస్ వివరించారు.

గత సంవత్సరంలోనే కొన్ని పాత ఆర్డినెన్స్ కర్మాగారాలలో ఆధునిక ఆయుధాల ఉత్పత్తి పెద్దఎత్తున కొనసాగింది. ఇషాపూర్, కాసీపూర్‌లోని అతి పాత ఆర్డినెన్స్ కర్మాగారాలు తయారు చేసిన నూతన ఆయుధాలు పాకిస్తాన్‌తో జరిగిన పోరాటములో బాగా ఉపయోగపడ్డాయి. ఇషాపూర్ కర్మాగారం నెలసరి ఆయుధాల ఉత్పత్తిని రెండింతలు చేసిందని, గతమాసం ఈ ఉత్పత్తి మరింత పెరిగిందని డిప్యూటీ మంత్రి చెప్పారు.

——

మచిలీపట్నం, విజయవాడల్లో 2న్నర లక్షలు

యన్. టి. ఆర్. బృందం రక్షణ నిధి సేకరణ

విజయవాడ, డిసెంబర్ 4

మచిలీపట్నం, విజయవాడల్లో తెలుగు సినీకళాకారులు శ్రీ యన్. టి. రామారావు నాయకత్వాన నిధి యాచనచేసి ప్రదర్శనలిచ్చి మొత్తం రెండున్నరలక్షలు దేశరక్షణనిధికి వసూలు చేశారు.

ఇక కర్నూలులో ప్రదర్శనలతర్వాత ఈ బృందం 8వ తేదీ సాయంత్రానికి హైదరాబాద్ చేరుకుంటుంది: నిజాం దాదాదులో 9వ తేదీన, హైదరాబాదులో 10వ తేదీన నిధి యాచనలు చేస్తారు. 11వ తేదీన నిజాంకళాశాలమైదానములో సాంస్కృతిక ప్రదర్శనలిచ్చి మొత్తం పర్యటనలో తాము వసూలు చేసిన నిధిని ప్రధాని శ్రీలాల్ బహాదర్ శాస్త్రికి అందజేస్తారు.

మీ బంగారాన్ని మేము శుద్ధపరిస్తాము. దాని 23.88 కారట్ల నిలువు రూపంలోకి మేలిమి పరచి శుద్ధపరిస్తాము. మీ కనీస్త్రి భారతదేశానికి సేవచేయడానికి దాని 15 సంవత్సరములు పరిశోధించిన నిపుణులు మీ బంగారాన్ని శుద్ధపరిస్తాము. పేరా వేరుగా పరీక్షకుతముగావంపబడిన నిపుణుడు మీ బంగారం తీసి, దేనిని పరచబడి, మెరుగు పెట్టబడి, తిరిగి యివ్వబడుతుంది.

దేశానికి సేవ చేయండి—బంగారు బాండ్లు కొనండి

ఇంతకు పూర్వం ఎప్పుడూ మన దేశానికి బంగారంయొక్క అవసరం యింతగా కలగలేదు. మనకు విదేశీమారకపు కొరత చాల ఎక్కువగా ఉంది. ప్రభుత్వమువారి వద్ద ఎక్కువ బంగారం ఉండే అంటే ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం అన్నమాట. దేశ రక్షణకొరకు, విదేశాలనుండి ఆహారాన్ని కొనడానికి, మన పరిశ్రమల కవసరమయిన యంత్రాలను, ముడిపదార్థాలను కొనడానికి బంగారం, మీ బంగారం మాకు అవసరం. మన దేశం, మన ఉద్యోగములు, మన జీవితములు కూడా, ప్రభుత్వము వారికి యివ్వడం ఎక్కువ బంగారం దొరికేటట్లు చేస్తేనే భద్రంగా ఉంటాయి.

ఈ అత్యయిక పరిస్థితిలో మీ బంగారాన్ని దేశానికి అప్పుగా యివ్వమని ప్రభుత్వం మిమ్మల్ని అడుగుతోంది. మీ బంగారాన్ని అమ్మివేయమని కాని, ఊరకనే యివ్వమని కాని ప్రభుత్వం మిమ్మల్ని అడుగుటలేదు. మీరు బంగారాన్ని, బంగారు నగలనుకాని, బంగారు కానులనుకాని, యివ్వనప్పుడు మీకు బంగారుబాండ్లు యివ్వబడుతాయి. బంగారాన్ని ప్రభుత్వం 23.88 కారట్ల రూపంలోకి మేలిమిపరుస్తుంది. (పాతనగలు 18 నుంచి 22 కారట్ల మేలిమిలోనే ఉన్నాయి; కానులు 22 కారట్ల బంగారముతో చేయబడ్డాయి). మేలిమి చేయబడ్డ బంగారపు తూకం బంగారు బాండ్లపై తెలియజేయబడుతుంది. 15 సంవత్సరములతర్వాత ఈ మేలిమి బంగారాన్నే మీరు యివ్వబడుతుంది. మీరు బంగారుబాండ్లుకొరకు బంగారు ఆభరణములను యివ్వదలిచినట్లయితే, 15 సంవత్సరముల తరువాత మీరు యివ్వబడే బంగారాన్ని, ఎన్ని కారట్ల మేలిమిలోనూ ఆభరణములలోనైనా మార్చుకొనవచ్చును.

మీరు బంగారు ఆభరణములను యిస్తే, ప్రభుత్వము మీకు నగలను చేయించుకొనుటకయిన అర్చుల నిమిత్తము, 10 గ్రాముల మేలిమి బంగారానికి 8 రూ/. చొప్పున, బాండ్లతో యిస్తుంది. (ఒక తులం 11.66 గ్రాములు అగుతుంది). ప్రతి సంవత్సరము 10 గ్రాముల మేలిమి బంగారానికి 2 రూ/. చొప్పున అర్చిస్తారు. ఈ సొమ్ము రాబడి పన్నునుండి మినహాయించబడుతుంది. బంగారు బాండ్లను సంపదపన్ను నిమిత్తంకూడా. బహుమతి పన్ను, ఎస్టేట్ పన్నునుండి మినహాయించబడుతాయి.

మీరు బంగారాన్ని యివ్వగానే, మీరు దానిని ఎలా సంపాదించారో ఎవరూ ప్రశ్నించరు. రాబడి పన్ను చట్టము, స్థిర నియంత్రణ విధానము, కన్సిస్కేషన్స్, వీటి క్రింద ఎట్టి చర్య తీసుకొనబడదు.

బంగారు నగలే, బంగారు బాండ్లను సెక్యూరిటీలుగా పెట్టి మీరు బ్యాంకులనుండి సొమ్మును తీసికొనవచ్చును.

బంగారు బాండ్లు పోగొట్టుకొంటే, కొంటాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూ ఢిల్లీలలో ఉన్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలలోను, స్టేట్ బ్యాంకు యొక్క బ్రాంచీలలోను, దాని అనుబంధ బ్యాంకులలోను యివ్వబడుతాయి.

మీ బంగారాన్ని, బంగారు కానులను, వర్ణ ఆభరణములను, బంగారు బాండులోనికి మార్చుకొనండి. దేశానికి సేవ చేయడానికి మీ బంగారాన్ని యివ్వండి

అధిక సంతోషాలతో, భారత ప్రభుత్వమువారే ప్రకటింపబడుతుంది.

మీకు ప్రియమైన [illegible]

డాలర్ల చెల్లింపు పద్ధతి భారంకాగల సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 4

పి. ఎల్. 480 క్రింద ఇండియా, బర్మా, పాకిస్తాన్, సిలోన్, ఐక్యఅరబు రిపబ్లికులు దిగుమతి చేసుకునే ఆహార ధాన్యాలి ఖరీదు కొంత భాగము డాలర్లలో చెల్లింపవలసి వస్తే అసలే క్లిష్టముగా ఉన్న ఈదేశాల చెల్లింపు పరిస్థితి మరింత ఇబ్బందిలో పడుతుంది.

ఇతరదేశాలకు ద్రవ్యం చెల్లింపు పరిస్థితి బాగులేనందుననే పి ఎల్. 480 ఒప్పందం క్రింద ఈ దేశాలు ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ ఒప్పందం క్రింద విదేశీ వాణిలో ఖరీదు చెల్లించాల్సిన అవసరం ఉండకపోవడం తమ వాణిములో చెల్లించిన డబ్బయినా ఆ దేశములోనే అప్పులుగాను గ్రాంట్లుగాను యు వైటెడ్ స్టేట్సు ఇస్తుండటంవల్ల ఈఆహార సహాయ కార్యక్రమంపై మోజు పెరిగింది.

పి. ఎల్. ఒప్పందం క్రింద దిగుమతి చేసుకునే ధాన్యపు రవాణా చార్జీల్లో సగ భాగం డాలర్లలో చెల్లించడమే భారత దేశానికి కష్టమై పోతున్నది. క్రితం సంవత్సరంవరకు రవాణా చార్జీలను భారత వాణిములో చెల్లించే సౌకర్యం వుండేది.

ఈయేడువర్షాలులేనందువల్ల కాటక పరిస్థితిని భారత దేశం ఎదుర్కొనవలసి వస్తున్న తరుణములో అమెరికా రవాణా చార్జీలలో కొంత భాగము మూతమేకాక ఆహారధాన్యాలధరలో గూడా కొంతడాలర్లలో చెల్లించవలసి రావడం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్ద భారం పడగలదు.

గోవా చరిత్ర విశేషాలు

చిత్రీకరిస్తూ తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి, డిసెంబరు 4

గతసంవత్సరం గోవాలో సెయింట్ ఫ్రేనియర్ పవిత్ర భౌతిక కాయాన్ని బయటకు తీసి దానికి పూజలు పునస్కారాలు జరిపారు. ఉత్సవాలు చేశారు అ వేడుకలను వివరముగా చూపుతూ ఫిలిమ్స్ విభాగము, ఈస్టుమన్ రంగులో తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని, నేడు విడుదల చేశారు. గోవ

నేడే చూడండి:

పద్మనాభం సమర్పించు

రేఖా & మురళీ ఆర్ట్స్

దేవత

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మనాభం, గీతాంజలి.

రీగల్ టాకీస్

ఖైరతాబాద్, హైదరాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

—వాణి రిలీజ్

11వ సంయుక్త వారం

తెలుగు చిత్రసీమలో ఒక కొత్త దనంతెస్తూ కుటుంబ గాథలో అద్భుతరసం పరిపోషించిన భారతనారీ భావుకతా విశిష్టతల మధురమంజుల చిత్రం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు | సంగీతం: కె. వి. మహదేవన్ | పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా: మూతన నటులు కె. వి. భాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, జానకి, చలం, చదలవాడ, అల్లు రామలింగయ్య.

రాహత్ మహల్ - ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు తీరంధాన్ కరీంనగర్ | శ్రీకృష్ణ సూర్యాపేట | వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మంమెట్

తదుపరిమార్పు: శ్రీరామటాకీస్ - కొత్తగూడెం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

మీ మనోఫలకంలో నిలిచే మహత్తర గాథా చిత్రం

ఉత్తమ చిత్రాస్:

* దోదిల్ *

నిర్మాణం: ఎన్. సి. సిప్పి | దర్శకత్వం: హృషికేశ్ ముఖర్జీ | సంగీతం: హేమంత్‌కుమార్

తా: రాజశ్రీ, విశ్వజిత్, ప్రాణ్, మెహమూద్, ముంతాజ్.

ప్యాలెస్ (థియేటర్-మ్యాగ్నిఫిషెంట్) హైదరాబాద్ | అంజలి (థియేటర్ డీలక్స్) సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.

మరియు తీరంధాన్ గుల్బర్గా | పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ | నాజ్ పర్భని

4వ సంయుక్త వారం

శ్రవణపేయమైన సంగీతంతో ప్రణయ సన్నివేశాలుగల చిత్రం

హిరన్ ఫిలిమ్స్:

జబ్ జబ్ ఫూల్ ఖిలే

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: సూరజ్ ప్రకాష్ | సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

నిర్మాణం: చేతన్

తా: నంద, శశికపూర్, ఆగ, బి. వి. శర్మ, సమ్మి, లలితపవార్.

ధిల్లాద్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

మరియు ప్రకాష్-గుల్బర్గా -ధిల్లాన్ రిలీజ్

బాల విహార్

పెద్దలకృషి

చిట్టి చెల్లాయిలూ చిన్ని తమ్ముళ్ళూ!

గొప్పవాళ్ళదరూ చిన్న పిల్లలుగా ఉండగా చేసిన కృషి వల్లనే గొప్పవాళ్ళయ్యారని, వారి జీవిత చరిత్రలు తెలుసుకున్నప్పుడు మనకు తెలుస్తుంది.

ఇంటి దగ్గర చదువులో దాంకి వీలు లేక, విధి దీపాల వెలుతురో చదువుకుని, అభివృద్ధికివచ్చి, ప్రధాన న్యాయమూర్తి అంత గొప్ప పదవిని పొందారట! ఎంత ఆశ్చర్యమైన సంగతో!- అయినా ఇది నిజంగా జరిగిన సంగతి!

సైన్యంలో మామూలు సైనికుడుగా చేరి, ధైర్య సాహసాలు చూపి, యుద్ధ వ్యూహాలు పన్ని, శత్రువులను చీల్చి చెండాడి, విజయాలను పొంది, సర్వ సైన్యాధిపతి అయితే, అది ఎంత గొప్ప విషయమో!

పముత్రాలూ, పరిశ్రమాలూ చాటి, దూర దేశాలకు వెళ్ళి ఎంతో ధనం ఖర్చు పెట్టుకొని, ఎందరినో మెప్పించి, పాండిత్యాన్ని, విజ్ఞానాన్ని సంపాదించుకొని తిరిగివచ్చి, గొప్ప పండితుడో, విజ్ఞాన శాస్త్రవేత్తో అయిన మహా పురుషుడను గురించి వింటూ ఉంటే, మన మనస్సుకు ఎంత సంతోషంగానో ఉంటుంది కదూ!-

అనేక మంది అనేక విషయాల్లో చాలా కృషి చేశారు. అందువల్లనే మనం అనేక విషయాలు సాధించగలిగాం. ఇంత ముందుకు వచ్చాం.

'భాష' విషయం తీసుకుందాం - మనం మాట్లాడ గలిగిందంతా వ్రాయగలుగుతున్నాం. మనం ఎంతభాగానో ఆలోచించగలుగుతున్నాం. ఆలోచించ గలిగిందంతా వ్రాయ గలుగుతున్నాం అనేక విధాలుగా వ్రాయ గలుగుతున్నాం. కథలు, బుర కథలు, నాటకాలు, హరికథలు, వ్యాసాలు, పాటలు పద్యాలు, దండకాలు, మంత్రాలు- ఎన్నెన్నో రకరకాలుగా వ్రాయగలుగుతున్నాం. అంటే, ఎంతో మంది కృషి చేస్తేనే, ఇంతగా భాష అభివృద్ధి అయిందన్న మాట!-కనుకనే, మనం పాటన్నిటినీ చదివి ఆనందించ గలుగుతున్నాం. వీని సంతోషపడుతున్నాం!- అంతేకాదు, మనం కూడా పాటలూ, పద్యాలూ అల్లగలుగుతున్నాం. పుస్తకాలు వ్రాయ గలుగుతున్నాం. చదువుకొని, వినీ సంతోషించ గలుగుతున్నాం. అంతా వాళ్ళ కృషివల్లే.

ఇంతకంటే ఇంకా మనం ఆశ్చర్యపడటమే కాకుండా, కృతజ్ఞత చూపవలసిన విషయం వైద్యం గురించి పిలకూ పెద్దవాళ్ళకూ, ముసలివాళ్ళకూ అనేక జబ్బులు వచ్చేవి పూర్వం.

ఆ జబ్బులు వచ్చి చాలా బాధపడేవాళ్ళు చాలా మంది చచ్చిపోయేవాళ్ళు కూడా అలాంటి ప్రమాదకరమైన జబ్బులు ఒకటి రెండూ కాదు, వందలూ వేలూ! ఒక్కొక్కప్పుడు అంటువ్యాధుల రూపంలో ఒక్కొక్క దేశాన్ని కుదిపి పెట్టేవి ఈ జబ్బులు ఎన్నో వేలు లక్షల మంది చనిపోయే వాళ్ళు అందువల్ల దేశాలకు ప్రజలకు ఈ వ్యాధులు ఎంత బాధగా ఉండేవో ఊహించండి అలాంటి జబ్బులని టినీ నేడు మనం జయించాం. ఆ లే అలాంటి జబ్బులు రాకుండా చేసుకున్నాం. వచ్చినా తగ్గిపోయేలా చేసుకోగలుగుతున్నాం. అంటే మన పెద్ద వాళ్లు ఈ జబ్బులన్నిటికీ మందులు కని పెట్టారు. మాత్రలు, ప్రాణశాలు, పట్టీలు, ఇంజక్షనులు, అపరేషనులు! కడుపునిండా ఘోరవ్యాధీ తగ్గిపోతోంది. కలరా, ప్లేగు, సోటకం లాంటి జబ్బుల్ని రాకుండా చేసే మందులు తయారు చేసి పెట్టారు. వస్తే తగ్గించ గలిగిన మందులు సిద్ధపరిచారు వైద్య శాస్త్రం చాలా అభివృద్ధి అయింది. అంటే, మనుషులకుఆయువు వృద్ధి అయిందన్న మాట ఆరోగ్యం, బలం వృద్ధి అయాయన్నమాట బాధా కష్టం తగ్గాయన్నమాట! ఎంత గొప్ప విషయం!

వైద్య శాస్త్రం ఇంత అభివృద్ధి పొందిందంటే, ఎంత మంది ఎంత శ్రమ చేశారో, ఎంతమంది ఎన్ని పరిశోధనలు చేశారో, ఎలాంటి పరిశోధనల చేశారో తెలుసుకునే కొద్దీ మనకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది.

కొందరు ఎంతో కాలం ఉపవాసం ఉన్నారు. కొందరు విషాలు తిని, అవి ఎలా పని చేశాయో, ఏ జబ్బులకు అవి మందులుగా పనికి వస్తాయో, కని పెట్టారు. వాళ్లు అలా చేసిన త్యాగాల ఫలితంగానే ఇప్పుడు అలాంటి భయంకరమైన జబ్బులన్నిటినీ మనం జయించ గలిగాం. ఇంకా కొంత కాలం వైద్య శాస్త్రం అభివృద్ధి పొందితే-ప్రతి మనిషీ ఇంకా ఆరోగ్యం, ఇంకా బలంగా, ఇంకా దీర్ఘాయుష్కుడుగా ఉంటాడు. ప్రపంచం సుఖంగా ఉంటుంది!

అలాగే అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధిస్తున్నాం.

—అన్నయ్య

సైబీరియాలో సూర్య మండల పరిశోధక కేంద్రం

మాస్కో, డిసెంబర్ 4

15 కోట్ల కిలోమీటర్ల దూరానవున్న సూర్యమండలంలో సంభవించే మార్పుల ప్రభావం వెంటనే భూగోళముమీద కనబడుతుంది.

సూర్య ప్రజ్వలనం ఒక కాలచక్రం ప్రకారం జరుగుతూవుంటుంది. దాని ప్రభావం భూమిమీద అయస్కాంత తుఫానులలోనూ, వాతావరణపు ఒత్తిడిలోనూ సరస్సులలోనినీటిమట్టాల మార్పులలోనూ కానవస్తుంది. సూర్య ప్రజ్వలనం ఎక్కువయినప్పుడు మన శరీరంలోని రక్తంలో మార్పులు వస్తాయనీ, వైరల్ ఎన్‌సిఫాలిటిస్ మొదలయిన వ్యాధులు సంభవిస్తాయనీ, ఆస్త్మిక మరణాలు ఎక్కువ అవుతాయని వైద్యశాస్త్ర నిపుణులు సాక్ష్యాలతో సహా చెబుతున్నారు. అందుచేతనే చాలా దేశాలలో శాస్త్రజ్ఞులు ప్రతి దినమూ సూర్యుని రేడియేషనుమ గురించి పరిశీలనలు జరుపుతూ దాని తాలూకు రహస్యాలను తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

సోవియట్ దేశంలో క్రిమియాలోని కసేస్‌లోని ఖగోళ పరిశీలక కేంద్రాలలో యీ పరిశీలనలు జరుగుతున్నాయి. సైబీరియాలో ముస్కు సర్దాక్ వద్ద తూర్పు సయాన్సు పర్వత శిఖరం మీదకూడా అలాంటి పరిశీలక కేంద్రం ఒకటుంది. సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు సైబీరియన్ శాఖకు చెందిన సూర్య పరిశోధక బృందంవారు ఆ పరిశీలక కేంద్రాన్ని నడుపుతున్నారు.

అబ్బిందు, కాస్మిక్ రేడియేషను, ఎంతవుందో కొలుస్తున్నారు. అయస్కాంత మండలాలు ఎంతవరకు వ్యాపించివున్నాయో పరిశీలించడం వారి ముఖ్య కర్తవ్యం సూర్యగోళములో మంటలు ఎప్పుడు ప్రజ్వరిల్లుతాయో కోన్యం చెప్పడానికోడ్డుడుతుంది. సూర్యుని అయస్కాంత రంగం మొత్తం ఎంతవుందో కొద్ది కేంద్రాలలోనూ యీ సయాన్ పరిశోధక కేంద్రం ఒకటి. అందులో పని చేసే శాస్త్రజ్ఞులు, సూర్యుని ఉష్ణోగ్రతను, ఆగోళంలో ప్రవహించే వాయు పదార్థ వేగాన్ని, నిర్ణయిస్తారు. సూర్యగోళపు

చైనా కమ్యూనిజం నుండి జాగ్రత్త!

ఆసియా రాజ్యాలకు ఆసియా పార్లమెంటేరియన్ల యూనియన్ హెచ్చరిక

టోకియో, డిసెంబర్ 4

చైనా కమ్యూనిసు దురాక్రమణ ఉపద్రవంనుండి రక్షణకై కృషిచేస్తున్న భారతదేశాన్ని, దక్షిణవీట్నాంను పూర్తిగా బలపరచాలని అన్ని ఆసియాదేశాలకూ ఆసియా పార్లమెంటేరియన్ల యూనియన్ విజ్ఞప్తిచేసింది.

ఆసియా పార్లమెంటేరియన్ల యూనియన్ గత నాల్గు దినాలుగా ఇక్కడ సమావేశమై నేడు తుది ప్రకటన విడుదల చేసింది. చైనా కమ్యూనిస్టు దురాక్రమణ ఆసియాకేకాక ప్రపంచ శాంతియత్నాలకు ప్రమాదకరమని ప్రకటనలో ఉంది.

భారత దేశం మీద దక్షిణ వీట్నాము మీద చైనా దురాక్రమణ జరుపడమంటే స్వతంత్ర ఆసియాను ఛాలెంజి చేయడమేనని కూడా ఆసియా పార్లమెంటేరియన్ల యూనియన్ ప్రకటనలో తెలుపబడింది.

ఈ యూనియన్ తొలి జనరల్ అసెంబ్లీకి ఇండియా, జపాన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మలేషియా, పాకిస్థాన్, దక్షిణకొరియా, లావోస్ రాజ్యాల ప్రతినిధులు, దక్షిణ వీట్నాం పరిశీలకులు హాజరైనారు.

ఇండియా-పాకిస్తాన్ల మధ్య ఇండోనీషియా మలేషియాల మధ్య ఏర్పడిన వివాదాలు శాంతియుతంగా పరిష్కారం కావాలని కూడా ఈ యూనియన్ ఆశించింది.

రకరకాల పద్ధతుల్లో చైనా కమ్యూనిస్టు యంత్రాంగం తన ప్రభావాన్ని విస్తరింప జేసేందుకు ప్రయత్నిస్తూ పరోక్ష ప్రత్యక్ష దురాక్రమణలకు కూడా సిద్ధపడగలదు కాబట్టి ఇండోనీషియా, థాయిలాండ్, లావోస్, కాంబోడియా, బర్మా, ఇండియా, పాకిస్తాన్ దేశాలు తమ స్వాతంత్ర్య పరిరక్షణకు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని యూనియన్ రాజకీయ సంఘం విజ్ఞప్తి చేసింది.

స్వతంత్ర ఆసియా రాజ్యాల మధ్య ఆర్థిక సహకారాంశాల్నిగురించికూడా యూనియన్ సమావేశాల్లో పరిశీలించారు.

రాష్ట్రపతిచే అగ్రస్థావరాల సందర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 8

నిన్న నేడురాష్ట్రపతిరాధాకృష్ణన్ సరిహద్దులలోని అగ్రప్రాంతాలకు వెళ్ళివచ్చారు. వీరు సరిహద్దులలోని పదాతిదళాలకు విమానదళ సిబ్బందిని కలిశారు.

నగరంలో నేడు

శ్రీ మాదల వీరభద్రరావు రచించిన రాష్ట్ర గంధాలయ సంఘ ప్రచురణ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి జీవిత చరిత్ర "శ్రీ సర్వోత్తమ జీవితము" ఆవిష్కరణ మహోత్సవమును 5వ తేదీ ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు హైదరాబాదు సుల్తాన్ బజారులోని శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయమున శ్రీ కట్టూరు సుబ్బారావు (యం.యల్.ఏ.) అధ్యక్షతన జరుగును. శ్రీ మేకా రంగయ్యప్పారావు (సాంస్కృతిక వ్యవహారాలమంత్రి) ఆవిష్కరిస్తారు.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు హైద్రాబాదు

ఫోన్: నెం. 62262

హైదరాబాదు, డిసెంబరు 4

పసుపు	100-00 138-00
కందులు	90-00 92-00
ఎర్రకందులు చిన్నవి	80-00 82-00
పెసళ్ళు	90-00 93-00
మినుములు	75-00 83-00
శనగలు	140-00 155-00
ఉలవలు	65-00 66-00
వెల్లంపప్పు	35-00 52-00
నల్లలు	60-00 70-00
తైదలు	64-00 65-00
మిర్చి	240-00 330-00
చింతపండు	150 00 245-00
ఉల్లిగడ్డ	26-00 33-00
లప్పీగోధుమలు	130-00 140-00
ఎర్రగోధుమలు	105-00 110-00
మక్క గోధుమలు	115-00 120-00
కుసువలు	103-00 106-00
నువ్వులు	165-00 205-00
ఇలాతిపల్కుచిన్న	130-00 134-00
ఇలాతిపపెద్దది	160-00 163-00
ఆముదాలు	100-00 105-00
వత్తిగింజలు	68-00 71-00
పెద్ద కంది పప్పు	124-00 128-00
చిన్నకందిపప్పు	110-00 115-00
మినుప పప్పు	95-00 103-00
పెసరపప్పు	115-00 119-00
శిరీషనగపప్పు	120-00 125-00
ధనియాలు	160-00 180-00
ఇలాతిశాయ	100-00 105-00
పల్లినూనె	33-05
ఎల్లిగడ్డ	35-00 55-00

వాతావరణం యొక్క రసాయనిక కూర్పునుగురించి పరిశీలన జరుపుతున్నారు.

సయాన్స్ పర్వత శిఖరంపై యీ పరిశీలక కేంద్రం నెలకొల్పబడి రెండు సంవత్సరాలయింది. త్వరలోనే అది ఇంకా అభివృద్ధి చేయబడుతుంది. త్వరలోనే అక్కడ ఒక పెద్ద దూరదర్శిని, ప్రపంచంలోకెల్లా పెద్ద కొరానోగ్రాఫ్ యంత్రమూ నెలకొల్పబడతాయి సైబీరియన్ ఖగోళశాస్త్రజ్ఞుల కేంద్రం అవుతుంది.

కనువిందైన తోయనృత్యాలు, ఉత్తేజదాయకమైన పాటలు, అపూర్వ ప్రకృతి సౌందర్యం, గుండెలూపించివేసే సాహసకృత్యాలూ- ప్రతి సన్నివేశమూ ఒక సమాకర్షణ.

శ్రీ వెంకటేశ్వర ఫిలిమ్స్:

శ్రీసింహాచల క్షేత్ర మహిమ

(తెలుగు)

(వరాహ నరసింహస్వామి మాహాత్మ్యం)

తా: శాంతారావు, రేలంగి, చలం, రాజనాల, నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, జి. వి. సరోజ, వాణిశ్రీ.

దర్శకత్వం: బి. వి. ప్రసాద్ | సంగీతం: టి. వి. రాజు

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్ | ప్రభాత్-నిజామాబాద్

—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేటి రాత్రి

ప్రేక్షకుల నాందరవరచే అత్యుత్తమ కథావస్తువు.

రాజ్ కమల్స్:

భారతాధ్యక్షుని బంగారుపతకం పొందిన చిత్రం

దో ఆంఖేఁ బారా హాత్

(కొత్త ప్రింటు)

తా: శాంతారామ్, సంధ్య.

దర్శకత్వం: వి. శాంతారామ్

నౌరంగ్- హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—విజయా రిలీజ్

4వ సంయుక్త వారం

అత్యద్భుత కత్తియుద్ధములతో ఆకర్షణీయమైన చిత్రం.

శివశక్తి మూవీస్:

* పక్కలో బల్లెం * (తెలుగు)

నిర్మాత: డి.బి.నారాయణ | దర్శకత్వం: యస్. ఆర్. పుట్టన్న | సంగీతం: కోదండపాణి

ప్రభాత్ హైదరాబాద్ | మనోహర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ వరంగల్ | శ్రీకృష్ణ మహల్ నాగార్జునసాగర్

-ఈస్టిండియా రిలీజ్

4వ సంయుక్త వారం

ప్రతిమాట - ప్రతిపాట, ప్రేక్షకులకు ఒక వినోదం.

ఫిల్మాలయా సమర్పించు రోనో ఫిలిమ్స్:

తూహి మేరి జిందగి

తా: కొత్త నటులు: దేబ్ ముఖర్జీ, నివేదిత, సలోమి, దర్శన్, లతాసిన్హా, అమర్, జాగిర్దార్,

నిర్మాత: ఎస్. ముఖర్జీ | రచన, సంగీతం, దర్శకత్వం: రోనో ముఖర్జీ

అశోక్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

—మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్

నేటి రాత్రి | నేటి రాత్రి

ప్రతిక్షణం....సూతనత్వాన్ని ముప్పిరిగొల్పే సాహసోపేత చిత్రం.

ప్రైడ్ ఆఫ్ ఆసియా ఫిలిమ్స్:

సాత్ సమందర్ పార్

తా: దారాసింగ్, అమిత, శామ్‌కుమార్, టైగర్ జోగేందర్, ఉల్లాస్, కమల్ మెహర.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్ | సంగీతం: చిత్రగుప్త

రాయల్ - హైదరాబాద్ | ప్రకాశ్ - హైదరాబాద్

నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

10-12-65 నుండి: మనోహర్ - సికింద్రాబాద్

-శ్రీ వినీ కార్పొరేషన్ రిలీజ్

ప్ర క ట న

పశుసంవర్ధక శాఖలో వెటరినరీ కాంపౌండర్ల శిక్షణ దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేదీ పొడిగింపు

కోరబడిన సర్టిఫికెట్లతో దరఖాస్తులు స్వీకరించే తేదీని 10-12-65 సాః 5-0 గంః వరకు పొడిగించబడింది.

(బి. సి. హెచ్. నాయుడు)
రీజనల్ అసిస్టెంట్, డైరెక్టర్,
పశుసంవర్ధక శాఖ: నల్గొండ.

జర్మనీనుండి ఎరువులు, వ్యవసాయ పరికరాలు

న్యూఢిల్లీ, డిసెం 4

ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ నుండి భారతదేశం రు19లక్షలు విలువ చేసే 1800టన్నులఎరువులు 5టన్నుల క్రిమిసంహారకాలు వ్యవసాయ పనిముట్ల రూపాయల కెల్లింపుక్రింద దిగుమతి చేసుకుంటుంది. పశ్చిమ జర్మనీ నుండిలభించే ఈసహాయంనుండి హిమాచల్ ప్రదేశ్‌లోని ముండిలో వ్యవసాయం అభివృద్ధి చేసుకోబడుతుంది.

రాముడుగా, భీముడుగా, దేవుడుగా
ఆంధ్ర ప్రజల ప్రశంసల నందిన
నటశ్రీ నందమూరి తారక రామారావు
మణిపూసలవంటి సినీనటీనట బృందంతో

జయం మనదే

వినోద ప్రబోధాత్మక ప్రదర్శనలు
నిజామ్ కళాశాల ఆవరణలో
11-12-1965 రాత్రి 7 గం॥ లకు
భారత ప్రధాని
శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి గారి
సమక్షంలో
తప్పక చూడండి, ఇది మీ కనీస బాధ్యత
ప్రవేశరుసుములు
రూ. 100/- 50/- 25/- 10/- 5/-
టిక్కెట్లు అమ్మకం

హైద్రాబాద్:
1. రాయల్ టాకీస్- సుల్తాన్ బజార్, 2. ప్రభాత్ టాకీస్- కాచిగూడ, 3. కమల్ టాకీస్- చాదర్‌ఘాట్, 4. ప్రిన్సిటాకీస్- చార్‌కమాన్, 5. దీపక్ మహల్- నారాయణగూడ, 6. రీగల్ టాకీస్- ఖైరతాబాద్, 7. తాజ్‌మహల్ టాకీస్- మల్లేపల్లి, 8. విజయలక్ష్మి టాకీస్- అమీర్‌పేట, 9. తాజ్‌మహల్ గ్రూప్ ఆఫ్ హోటల్స్: అబిడ్ రోడ్, కోఠి (సుల్తాన్ బజార్), నారాయణగూడ, సరోజినీదేవి రోడ్: సికింద్రాబాద్, 10. నియోమైనూర్ కేఫ్- బాంబే స్ట్రీట్ రోడ్, 11. హోటల్ బృందావన్- అబిడ్స్ సర్కిల్, 12. శాంతిభవన్ హోటల్- చాదర్‌ఘాట్, 13. రవీంద్ర హోటల్ - సాగర్ టాకీస్ బిల్డింగ్స్, 14. అజంతా కూల్‌డ్రింక్స్- అబిడ్ రోడ్.

సికింద్రాబాద్:
15. తాజ్ మహల్ - సరోజినీదేవి రోడ్, 16. బసంత్ హోటల్ - కింగ్స్‌వే, సికింద్రాబాద్, 17. అంబా భవన్ - జనరల్ బజార్, 18. ప్యారడైజ్ టాకీస్- సికింద్రాబాద్, 19. నటరాజ్ సినిమా- సికింద్రాబాద్, 20. స్వరాజ్ హోటల్ - చిక్కడపల్లి.

స్థలవిరాళం:
శ్రీ సిసి కార్పొరేషన్ సికింద్రాబాద్.

ప్రేక్షకులచే థియేటర్లు నిండిపోవుచున్నవి....

దీపక్ - నటరాజ్ - రాజరాజేశ్వరి
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
9.30
ప్రతిరోజు 3 ఆటలు: 2.45, 6.00

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: విశ్వనాథన్, రామమూర్తి
పాటలు: సి. నారాయణరెడ్డి మరియు ఆచార్య ఆత్రేయ
మాటలు: ఆచార్య ఆత్రేయ
తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, దేవిక, పద్మనాభం, గీతాంజలి.

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం
ఆడబ్రతుకు

సాహసం శృంగారం, రాచరికపు వైభవాలు....
కనువిందైన నృత్యాలకు వనందైన రాగాలు.....
సన్‌రైజ్ ఫిల్మ్స్:
"సన్ ఆఫ్ హాతింతాయ్"
దర్శకత్వం: ధరమ్‌కుమార్
సంగీతం: బూలో సి. రాణి
తా॥ రజ్‌ధావ, మలికా, షేరి, రాణి, జానిబాబూ, జీలాని, మారుతి, ముంతాజ్.



ఎసెట్ హైదరాబాద్ — తాజ్‌మహల్ మల్లేపల్లి, హైదరాబాద్
నేడు 4 ఆటలు: మ॥ 11-30, 3-15, 6-30, 9-30
షీష్‌మహల్ - మీర్‌పేట్ — సుభాష్ - ముషీరాబాద్
నేడు 4 ఆటలు: 12-30, 3-15, 6-30, 9-30 — నేడు 4 ఆటలు: మ॥ 10-30, 3-15, 6-30, 9-30
మరియు రఘువీర్ టాకీస్-వర్సాయి — లక్ష్మి-బాంబేడ్
—మోడరన్ ఆర్టు అండ్ సినీ సెంటర్ రిలీజ్

హైదరాబాదుకు టపా బట్వాడా

అలస్య కారణాలు వివరిస్తూ పోస్టుమాస్టర్ జనరల్ ప్రకటన

హైద్రాబాదు, డిసెం 4

ఇటీవల ఢిల్లీ నుంచి హైద్రాబాదుకు ఉత్తరాలు ఆలస్యంగా అందుతూ వుండడానికి కారణభూతమైన సాధక బాధకాలను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ మండలం పోస్టు మాస్టర్ జనరల్ యిబాళ్ళ ప్రకటన చేశారు, హైద్రాబాదుకు టపా చేరడానికి, వాటి బట్వాడాకి వున్నఏర్పాట్లన్నీ పరిశీలించగా ఢిల్లీ నుంచి హైదరాబాదుకి టపా బట్వాడా సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో బాగా ఆలస్యమైనట్లు తేలింది. హైద్రాబాదు ఢిల్లీల మధ్య టపా రవాణాచేసే ఇండియన్ ఎయిర్ లైన్స్‌కార్పొరేషనువిమానాల రాకపోకలలో తరచుగా మార్పులు జరగడమే యిందుకు కారణము. మన సరిహద్దులలో శత్రు చర్యల మూలముగా దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినందువల్ల ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషను అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ హైదరాబాదు-ఢిల్లీల మధ్య సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీవరకూ విమానాలనుపక్రమంగా నడిపించలేకపోయారు. బస్సు 408 అనే యీ విమానపు సర్వీసు చివరికి సెప్టెంబరు 16 నుంచి అక్టోబర్ 24 వరకూ రద్దు చేశారు. అయితే హైద్రాబాదు, ఢిల్లీల మధ్య టపా రవాణాకు అదే కాలంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు జరిగాయి. ఈ ఏర్పాట్లనుబట్టి టపాలు సాధ్యమైనప్పుడల్లా, విమానాలలో అయితే, మద్రాసు, బొంబాయిల మీదుగానూ లేదా రైలు బళ్ళ, వ్యాగనూ టపాల రవాణా సాగింది. దీని మూలముగా హైద్రాబాదుకి టపాలు చేరడంలోనూ, బట్వాడాలోనూఅప్పుడప్పుడు ఆలస్యమవుతూవచ్చింది. అదేకాలంలో బొంబాయి, మద్రాసుల మధ్యకూడా విమానాల రాకపోకల తగ్గించడంవల్ల ఆ రెండు చోట్లా రవాణాకి సౌకర్యాలుతగ్గి, హైద్రాబాదులో టపాలు చేరడం మరీ ఆలస్యమవుతూవచ్చింది. అయితే, అక్టోబరు 26 నుంచి హైద్రాబాదు-ఢిల్లీల మధ్య విమానాల రాకపోకలు మళ్ళీ యథాపూర్వస్థితిలో సాగుతున్నాయి- ఇప్పుడు హైద్రాబాదులో టపాలు ప్రక్రమంగానే చేరి బట్వాడా అవుతున్నాయి-

+—

క్రొత్త విషయాలు కనుగొన్న రక్షణశాఖ ఉద్యోగులు

ఇరవయి మందికి నగదు బహుమతులు

న్యూఢిల్లీ, డిసెం 4

రక్షణ కృషికి సంబంధించిన వివిధ రంగాలలో సరికొత్త విషయాలుకనుగొన్నందుకూ, రక్షణ కృషి పెంపొందింప చేయ్యడానికి అత్యుత్తమమైన సలహాలుఇచ్చినందుకుగాను అయిదుగురు సైనికఅధికారులు, ఇద్దరుసైనికేతర ఉద్యోగులతోసహా మొత్తము ఇరవై మంది రక్షణశాఖ సిబ్బందికి ప్రభుత్వం నగదుబహుమతులుఇచ్చింది- వీటిలో అన్నింటికంటె పెద్ద బహుమతి విలువ రూ-2 వేలు. ఈ బహుమతి లెఫ్టినెంట్ కర్నల్ హెచ్-ఆర్-కోఖుకు లభించింది. వైద్యశాస్త్రంలో క్రొత్త విషయాలు కనుగొన్నందుకు సైనిక వైద్యశాఖకు చెందిన ఆఫీసర్లు కర్నలు హెచ్-ఎస్-నూన్, లెఫ్టినెంట్ కర్నలు వి-ఎస్-ప్రతాప్‌రావులకు చెరి వెయ్యి రూపాయల నగదు బహుమతులు లభించాయి. వైమానిక దళానికి చెందిన స్క్వయింగ్ ఆఫీసర్ సి చంద్రశేఖర్, ఫ్లయిట్ ఆఫీసరు సి-ఎస్-నరోన్హాలకు చెరి అయిదు వందల రూపాయలు బహుమతిగా ఇచ్చారు-

—....

శ్రమవీర్ జాతీయ బహుమతులు

నిర్ణాయక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 4

శ్రమవీర్ జాతీయ బహుమతుల నిమిత్తం పెట్టుకొన్న దరఖాస్తులు పరిశీలించేదుకుగాను కేంద్ర కార్మిక ఉపాధికల్పన మంత్రిత్వశాఖ అయిదుగురు సభ్యులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఫ్యాక్టరీలలో క్రమశిక్షణ పెంపొందింపచెయ్యడానికి కృషిచేసినందుకు ఇచ్చే బహుమతుల నిమిత్తంపెట్టుకొన్న దరఖాస్తులను కూడా ఈ సంఘమే పరిశీలిస్తుంది. ఫ్యాక్టరీలలో, గనులలో, తోటలలో ఉత్పత్తి పెంపొందించినందులకు శ్రమవీర్ జాతీయ బహుమతులు ఇస్తారు. ఇందు నిమిత్తం 66 దరఖాస్తులు వచ్చాయి. ఫ్యాక్టరీలలో క్రమశిక్షణ పెంపొందించినందుకు ఇచ్చే బహుమతుల నిమిత్తం185దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల ప్రాథమిక పరిశీలన పూర్తయింది. ఈ సంఘము త్వరలో సమావేశమై దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి బహుమతులను ప్రకటిస్తుంది.

వివాహంకాని సైనిక అధికార్లు

ఆధారపడిన కుటుంబాలకు ప్రత్యేకంగా అలవెన్సు

న్యూఢిల్లీ, డిసెం 4

వివాహంకాని సైనిక అధికార్లు ప్రస్తుతం పాకిస్తాన్‌తో జరుగుతున్న పోరాటంలో 1965 ఆగస్టు తర్వాత తప్పిపోయినా, లేదా యుద్ధములో మరణించినా వారిమీద ఆధారపడిన వారికి ప్రత్యేకంగా ఇచ్చే అలవెన్సులు సైనికాధికారి తప్పిపోయినట్లయితే మూడు నెలలూ, మరణించినట్లయితే రెండు నెలలూ ఇస్తారు. అటువంటి వారు వాస్తవంగా సైనికాధికారిమీద ఆధారపడ్డవారేనంటూ పౌర అధికార్లు పంపే ఖరారు పత్రం కోసం యెదురిచూడరు. అలవెన్సు పుచ్చుకొనేవారు తాము ఫలానా సైనికాధికారిమీద ఆధారపడ్డవారమని వ్రాసి యిస్తే చాలును.

అటువంటివారు సైనికాధికారిపై ఆధారపడివున్నారా లేదా అన్న విషయం గురించి సైనికప్రధాన కార్యాలయము లేదా సైనికదళ ప్రధాన కార్యాలయం దర్యాప్తు జరుపుతుంది. సైనికాధికారివలె ఆధారపడిన వారంటూ ఎవరూలేరని సినిల్ అధికారులనుంచి నిర్ణీత కాలంలోగానే నివేదిక అందినట్లయితే అలవెన్సు ఇవ్వడము నిలిపేస్తారు.

.....

గీతాంజలి వాత ప్రతి

న్యూఢిల్లీ, డిసెం 4

గీతాంజలి మూలవాతప్రతిని భారత ప్రభుత్వం హార్వర్డు విశ్వవిద్యాలయం వద్దనుంచి ఖరీదుచేసింది. ఈ వాతప్రతిని కలకత్తాలోని జాతీయ గ్రంథాలయములో ఉంచుతారు.

కానురచించిన"గీతాంజలి"ఇంగ్లీషు అనువాదపు వాతప్రతిని డా॥ రవీంద్రనాథటాగూర్ సర్ విలియం వాకెస్ట్లెయిన్‌కు ఇచ్చారనీ, ఆ తర్వాత సర్ వాకెస్ట్లెయిన్ వద్ద నుంచి ఆ వాతప్రతిని హార్వర్డు విశ్వవిద్యాలయము ఖరీదు చేసిందనీ భారత ప్రభుత్వానికి ఇటీవలతెలిసింది. ఆ వాతప్రతిని విశ్వభారతి విశ్వవిద్యాలయానికి ఉచితంగా ఇవ్వవలసిందని భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ హార్వర్డు విశ్వవిద్యాలయాన్ని కోరింది. ఆ విశ్వవిద్యాలయం అందుకు ఒప్పుకోకపోయినా, దాని కాలూకు మైక్రోఫిల్మ్‌ప్రతిని ఖరీదుకు ఇవ్వడానికి అంగీకరించింది. ఆ ప్రతి మనకు ఇప్పుడు అందింది.

అలహాబాద్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ నియామకం రద్దు

అలహాబాద్, డిసెం 4

అలహాబాద్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవినుండి ఆర్.కె. నెహ్రూను తొలగిస్తూ అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి కోవారెంట్ రిట్ ను జారీచేసి ఈ పదవిఖాళీగా ఉన్నట్లు ప్రకటించింది.

యు.పి.గవర్నర్ విశ్వనాథ దాస్ ఆర్-కె నెహ్రూను తమవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా నియమించడాన్ని సవాల్ చేస్తూ కాశీనాథ్ మిశ్రా ఎం.ఎల్.ఎ. పెట్టుకున్న రిట్ పిటిషన్‌పై విచారణజరిపిడివిజన్ బెంచిపై ఉత్తర్వుచేసింది.

మధ్యప్రదేశ్‌లో బి.డి.ఓ. పదవులన్నీ రద్దు

18 లక్షలు ఆదాఅవుతుందని ముఖ్యమంత్రి వెలడి

భోపాల్, డిసెం 4

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల పదవుల్ని రద్దు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వంనిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ డి.సిమిశ్రా నేడు ప్రకటించారు. జిల్లాకుల్లో జిల్లా వ్యవసాయాధికారే నేరుగా వ్యవసాయ విస్తరణాధికారులను, గ్రామసేవకుల్ని అజమాయిషీ చేస్తారని శ్రీ మిశ్రాతెలిపారు. ప్రస్తుత వ్యవస్థలో జిల్లా వ్యవసాయాధికారికి క్షేత్రస్థాయి కార్యకర్తలకు మధ్య బి.డి.ఓ. అనవసరపు లింకుగా ఉన్నట్లు భావించబడుతున్నదని శ్రీ మిశ్రా తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో 452నుండిబి.డి.ఓ. లున్నారనీ వారిని తొలగించినందువల్ల 18లక్షలుమిగులుతుందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

—

చిన్నతరహా పరిశ్రమలకు ముడిపదార్థాల కొరత

అసెంబ్లీలో మంత్రి డా॥ చెన్నారెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెం 4

రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల రంగంలో ముడిపదార్థాల కొరత ఉన్నట్లు నేడు రాష్ట్ర శాసనసభలో కాల్ అటెన్షన్ ప్రతిపాదనకు జవాబిస్తూ పరిశ్రమలమంత్రిడా॥ ఎం.చెన్నారెడ్డి తెలియజేశారు.

ముడిపదార్థాలకు చెందిన రాష్ట్రము కోటాను కేంద్రంతగ్గించిందనీ కాబట్టి రాష్ట్రములో ప్రస్తుతం ఉన్న 8800 చిన్నతరహా పరిశ్రమల యూనిట్లకు ముడిసరుకు సప్లయి చేయడం కష్టమవుతున్నదనీ ఆయన వివరించారు.

అవసరమైనంత ముడి సరుకును సప్లయి చేసేట్లు కేంద్రంమీద ఒత్తిడి తెచ్చి ఈరాష్ట్ర యూనిట్లు రక్షణావసర ఉత్పత్తులకు పూనుకొనేట్లు చేయ్యాలనీ డా॥చెన్నారెడ్డి తెలిపారు.

—....

ఇండోనీషియాకు సర్కించి ఇస్తానన్న స్పిన్నింగ్‌మిల్లు బంద్

పెకింగ్ ప్రభుత్వం చర్య

జకార్తా, డిసెం 4

పశ్చిమ జావాలోని బామ్‌దుంగారన్‌లో ప్రధానమైన కాటన్ స్పిన్నింగ్ మిల్లు నిర్మాణాన్ని చైనా ఆపివేసింది. రెండు నెలల క్రితం ఇండోనీషియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవము తేవడానికి ప్రయత్నం జరిగిన తర్వాత చైనా ఇండోనీషియాకు ఇచ్చే ప్రధాన సహాయాన్ని ఆపివేసిందన్న వార్త బయటికి రావడం ఇదే ప్రథమం చైనా ఈ మిల్లుస్థాపనకు 70 శాతం యంత్రసామగ్రిని సరఫరాచేయడానికి మిల్లును నిర్మించి ఇవ్వడానికి ఒప్పుకున్నది. ఇప్పుడు ఆ యంత్రసామగ్రిని రవాణా చేయడం ఆపివేసి మిల్లు నిర్మాణానికై పంపిన నిపుణులను గూడా ఉపసంహరించుకున్నది.

అతి త్వరలో విడుదల
ప్రతివారు ఎదురుచూస్తున్న యీ సంవత్సరపు వినోదాత్మక చిత్రం
పోరాటాన్ని సాగిస్తున్న మనసైనికుల గాథ
చేతన్ ఆనంద్స్:

హఖీఖత్

రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం



తా: ధర్మేంద్ర, బాలరాజ్‌సహాని, అయాజ్, చాంద్ ఉస్మాని, మాతనటి ప్రియ.
రచన, దర్శకత్వం: చేతన్ ఆనంద్
సంగీతం: మదన్ మోహన్
మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

1966 సంవత్సరానికి టింబర్, వంటచెఱకు కోపుల

వార్షిక అమ్మకం ప్రకటన

ఖమ్మంజిల్లా అటవీశాఖాధికారిచే ఇవ్వబడినది

ఖమ్మంజిల్లా అటవీశాఖాధికారి కార్యాలయంలో 1966 సంవత్సరానికి టింబర్, వంటచెఱకు కోపుల వార్షిక అమ్మకమును 1965 డిశంబర్ 13, 14, తేదీలు ఉ॥ 11-00 గం॥ జరుపబడును.

టి. సి. ఎమ్. సింగ్
జిల్లా అటవీశాఖాధికారి, ఖమ్మం

10-12-65
మ॥ 12-30కు విడుదల

మామూలు ఆటలలో
ఉన్నత కుటుంబాలలో జరిగే
నిజాయితీని చిత్రీకరించబడినది

ది మిస్టీరియస్ ఆఫ్ ప్యారిస్

(డ్యాలిస్కోప్) (ఈస్టుమన్‌కలర్)
తా॥ జీన్‌మారిస్, డానిరాబిన్
ప్రభాత్- హైదరాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

9 వ సంయుక్త వారం
అంజలీదేవి సమర్పించు:
చిన్నీ బ్రదర్స్ వారి:

సతీ సక్కుబాయి

తా॥ అంజలీదేవి, రంగారావు, గుమ్మడి, శాంతారావు, రేలంగి, సూర్యాకాంతం, గిరిజ.
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: ఆదినారాయణరావు
సాగర్- హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
—వాణి రిలీజ్

10-12-65 శుక్రవారం మ॥ 12-30కు
ప్రారంభం
నేరాన్ని మీ నేత్రాలతో తిలకించండి
తొమ్మిది మంది నరస్తులకు స్వాగతమిచ్చి సత్కరించడానికి
మృత్యువు సిద్ధంగా వుంది
ఎన్. ఎన్. సిప్పీస్:

* గుమ్నామ్ *

(ఈస్టుమన్ కలర్) (ప్రయోజనుకు మాత్రమే)



తా॥ నందా, మనోజ్, ప్రాణ్, హెలెన్ మదన్‌పురి, ధుమల్, తరుణ్‌బోస్, మన్‌మోహన్, హీరాలాల్, మహమూద్.
దర్శకత్వం: రాజా నవాతే
సంగీతం: శంకర్ జైకిషన్
నౌరంగ్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్
మరియు రీగల్-బారంగాబాద్ రమేష్-నిజామాబాద్
విజయ రిలీజ్

Edited printed and published by N. Narcham Reddy M. A. (Cantab) for the Golkonda [illegible] Ltd Hyderabad A. P.